సాక్షి 24|7
సంగారెడ్డి
మంగళవారం 2-1-2018



సంగారెడ్డిలోని వైకుంఠపురంలో భక్తుల సందడి

సైబర్ నేరం.. సాంకేతిక మంత్రం



"జహీరాబాద్ మండలం బూచినెల్లికి చెందిన ఓ యువకుడు ప్రధాని నరేంద్ర మోదీని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఓ రాజకీయ పార్టీకి చెందిన నేతల ఫిర్యాదుతో పోలీసులు 153/ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. సంగారెడ్డిలోనూ సోషల్ మీడియాలో ఎదుటి వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు."

"జోగిపేటకు చెందిన ఓ రిటైర్డు ఉపాధ్యాయుడికి విదేశాల నుంచి బహుమతి వచ్చిందని ఫోన్ కాల్ వచ్చింది. కస్టమ్స్ క్లియరెన్స్ పేరిట గుర్తు తెలియని వ్యక్తుల ఖాతాలో డబ్బులు జమ చేసి.. బహుమతిని తీసుకునేందుకు ఏకంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు విమానంలో వెళ్లాడు. కస్టమ్స్ అధికారులు అలాంటిదేమీ లేదని చెప్పినా.. సదరు రిటైర్డు ఉపాధ్యాయుడు తన బహుమతి ఇప్పించాలంటూ పోలీసుల చుట్టూ తిరుగుతున్నాడు."

2లో

- సాక్షిప్రతినిధి, సంగారెడ్డి

జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలు

- సోషల్ మీడియా పోస్టింగులపై ఫిర్యాదులు
- నిశితంగా గమనిస్తున్న పోలీసు విభాగం
- సాంకేతికత సాయంతో కట్టడికి ప్రణాళికలు
- సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు యోచన

సైబర్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తాం



సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఘటనలపై పరిశోధన వేగవంతం చేసేందుకు హైదరాబాద్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల తరహాలో.. జిల్లాలోనూ సైబర్ స్టేషన్ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాం. ట్రాఫిక్ పోలీసులకు వీడియో కెమెరాలు, బాడీ కెమెరాలు ఇస్తాం. పరిశ్రమల సహకారంతో జహీరాబాద్, సదాశివపేటలో సీసీ కెమెరాలు మరిన్ని ఏర్పాటు చేస్తున్నాం. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విస్తృత ప్రచారం చేస్తున్నాం.

- చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ

నయా జోష్

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. సంబరాలను జిల్లావాసులు జోష్ ఫుల్‌గా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి పార్టీలు.. డీజే హోరులో నృత్యాలు.. కేక్ కటింగ్‌లు.. బాణసంచా కాల్చడంలో మునిగిపోయారు. సోమవారం ఉదయం కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ మగువలు ఇళ్ల ముందు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ఆలయాలు, చర్చిలు, పార్కులు, పర్యాటక ప్రదేశాల్లో ఎక్కడ చూసినా సందడి కనిపించింది. వేకువ జాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. -సాక్షి, నెట్‌వర్క్

- వివరాలు 8-9, 16 పేజీల్లో



బాలసదనంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

మోతీమాత జాతర షురూ



గిరిజన మహిళల సంప్రదాయ నృత్యం

- తరలివచ్చిన గిరిజనం
- అమ్మవారికి భక్ష్యాలు సమర్పణ
- ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యాలు
- సందడిగా మారిన ఉప్పర్‌పల్లి తండా

16లో

విద్యార్థులకు మంచి రోజులు

2లో



గ్రామజ్యోతికి గ్రహణం

- కాగితాలకే పరిమితమైన కమిటీలు
- గ్రామాలను పట్టి పీడిస్తున్న సమస్యలు
- కరువైన కనీస సౌకర్యాలు
- నిధులు లేక పడకేసిన అభివృద్ధి
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

మునిపల్లి(అందోల్): పల్లెలను పట్టి పీడిస్తున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపి.. ప్రగతి పథంలో నిలిపేందుకు.. ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన 'గ్రామజ్యోతి' మసకబారుతోంది. పథకాన్ని ప్రారంభించి రెండున్నరేళ్లు గడుస్తున్నా సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయి. గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించినా నిధులు లేక అడుగు ముందుకు పడడం లేదు. దీంతో ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధిలోకి తీసుకురావాలనే లక్ష్యం నీరుగారిపోతోంది. కొన్ని గ్రామాలు కనీసం మౌలిక సౌకర్యాలు కూడా కరువై కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో అధికారులు, ప్రజా - మిగతా 2లో

సమాచారం

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

సంగారెడ్డి జోన్: బీఎస్ఎన్ఎల్ ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు ఉచిత సిమ్ ఆఫర్‌తోపాటు మెగా మేళా నిర్వహిస్తోందని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి.సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని అన్ని ముఖ్య కేంద్రాలతో పాటు అన్ని బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రాల్లో కొనసాగుతుందన్నారు. ఈ మేళా సందర్భంగా ఎంఎన్‌పీ ద్వారా బీఎస్ఎన్ఎల్‌కు మారవచ్చని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ కొత్తగా మొబైల్ ప్లాన్ రూ.186ను ప్రవేశపెట్టిందని, ఈ ప్లాన్ ద్వారా 28 రోజుల వరకు ఎస్టీడీ, లోకల్ కాల్స్, వంద ఎస్ఎంఎస్‌లు, అన్ లిమిటెడ్ డాటా పొందవచ్చన్నారు. ఎల్ఎంఎస్‌ల కాలపరిమితి 180 రోజులు ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఫ్రీ సిమ్ ఆఫర్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

సైబర్ నేరం.. సాంకేతిక మంత్రం



సాక్షిప్రతినిధి, సంగారెడ్డి: వైట్ కాలర్ నేరాలతో పాటు సైబర్, సోషల్ మీడియాకు సంబంధించిన కేసులు జిల్లాలో గణనీయంగా నమోదవుతున్నాయి. ఉద్యోగాలు, కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామంటూ రకరకాల ప్రలోభాల పేరిట గతంలో మోసగాళ్లు వైట్ కాలర్ నేరాలకు పాల్పడేవారు. ఇప్పుడు ఇంటర్నెట్, సోషల్ మీడియా వేదికగా నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారు. గతంలో వ్యవసాయ శాఖకు చెందిన ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు ఏకంగా రూ.3 కోట్ల మేర కొట్టేశారు. ఇప్పటికీ బీహార్, జార్ఖండ్ ప్రాంతాలకు చెందిన ముఠాలు బ్యాంక్ అధికారులమంటూ పిన్ నంబర్ తెలుసుకుని డబ్బులు డ్రా చేస్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. గత ఏడాది జిల్లాలో ఏకంగా ఎనిమిది సైబర్ నేరాలకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదులు అందాయి. మరోవైపు సోషల్ మీడియాకు సంబంధించిన ఫిర్యాదులు కూడా జిల్లా పోలీసులకు అందుతున్నాయి. ఎదుటి వారిని కించపర్చడం, అసభ్య సందేశాలు, చిత్రాలు పంపడం వంటి ఘటనలు విరివిగా చోటు చేసుకున్నాయి. వాట్సాప్, ఫేస్‌బుక్ మాధ్యమంగా ఈ రకమైన సందేశాలు విస్తృతంగా వ్యాప్తిలో ఉన్నాయి. సోషల్ మీడియాలో ఓ వర్గాన్ని కించపరుస్తూ పెట్టిన పోస్టు 2012 మార్చిలో జిల్లా కేంద్రం సంగారెడ్డిలో మత ఘర్షణలకు దారి తీసింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో దుకాణాలు దగ్ధం కాగా, లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టింగులను పోలీసు విభాగం నిశితంగా గమనిస్తోంది.

నేర పరిశోధనలో సీసీ కెమెరాలు

సైబర్ నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాలు, అదృశ్యం, మట్కా, ఇసుక అక్రమ రవాణా, హత్యలు వంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. చాలా కేసుల్లో సీసీ కెమరాల సాయంతో పోలీసులు గుట్టును ఛేదిస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చాందినీ జైన్ అనే మైనర్ హత్య కేసులో సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో జరిగే వివిధ నేరాలను ఆధునిక సాంకేతికత సాయంతో కట్టడి చేయాలని పోలీసు యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోంది. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి చేసింది. జిల్లాలో ఇప్పటికే సుమారు 2,200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

ఎల్ఐసీ డైరీ బహూకరణ

సంగారెడ్డి జోన్: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రూపొందించిన 2018 క్యాలెండర్, డైరీని డెవలప్‌మెంట్ అధికారి సాంబయ్య సోమవారం ఉదయం కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్, ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి అందజేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీలో పెట్టుబడులు పెడితే భద్రతతో పాటు భరోసా ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఉద్యోగుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. గ్రామ రెవెన్యూ అధికార సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్, ఎస్పీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు రామేశ్వర్ రావు, ప్రధాన కా ర్యదర్శి అంజన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



ఎస్పీకి డైరీని బహూకరిస్తున్న ఎల్ఐసీ అధికారి సాంబయ్య

విద్యార్థులకు మంచి రోజులు

- జూనియర్ కాలేజీల్లో పోస్టుల భర్తీకి ఓకే..
- పచ్చజెండా ఊపిన ప్రభుత్వం
- జిల్లాకు 132 పోస్టులు
- తొలగనున్న ఇబ్బందులు
- మెరుగైన ఫలితాల సాధనకు దోహదం



జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

జోగిపేట(అందోల్): విద్యార్థులకు మంచి రోజులు రానున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అవసరమైన పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టింది. జిల్లాలో 20 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం రామచంద్రాపురం, జోగిపేట (మహిళ), జిన్నారం, హత్నూర, కొండాపూర్, మనూరు, కల్హేర్, న్యాల్‌కల్, పుల్కల్ జూనియర్ కళాశాలలకు 132 పోస్టులను మంజూరు చేసింది. దీంతో కళాశాలల్లో చాలా కాలంగా ఉన్న ఇబ్బందులు దాదాపు తొలగిపోయినట్లయ్యింది. ఇప్పటి వరకు పర్మినెంట్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది లేకుండానే కాలేజీలు కొనసాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో ప్రభుత్వం 1,677 పోస్టులను భర్తీ చేయనుంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు 265 పోస్టులను మంజూరు చేసింది. ఇందులో ప్రిన్సిపాల్, జూనియర్ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్‌లు, లైబ్రేరియన్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి.

	ప్రిన్సిపాల్	జూ.లెక్చరర్లు	పీడీ	లైబ్రేరియన్	సీ.అసిస్టెంట్	జూ.అసిస్టెంట్	మొత్తం
జోగిపేట	1	7	1	1	1	1	12
పుల్కల్	0	11	1	1	1	1	15
కొండాపూర్	0	6	1	1	1	1	10
జిన్నారం	1	11	1	1	1	1	16
కల్హేర్	0	11	1	1	1	1	15
న్యాల్‌కల్	1	11	1	1	1	1	16
మనూరు	1	11	1	1	1	1	16
హత్నూర	0	11	1	1	1	1	16
ఆర్‌సీ పురం	0	12	1	1	1	1	16
						మొత్తం	132


జిల్లాకు 132 పోస్టులు మంజూరు



జిల్లాలో మొత్తం 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం 130 పోస్టులను మంజూరు చేసింది. 9 కళాశాలలకు ఈ పోస్టులు మంజూరయ్యాయి. మనూరు, కల్హేర్ మండలాల్లోని కళాశాలలకు స్థల సేకరణ పూర్తి కాకపోవడంతో భవన నిర్మాణాలు ప్రారంభం కాలేదు. హత్నూర, జోగిపేట, న్యాల్‌కల్, జిన్నారం, పుల్కల్‌లలో నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో జూనియర్ కళాశాలల్లో ఉన్న సిబ్బంది కొరత తీరినట్లే. అధ్యాపకుల నియామకంతో ఫలితాలు మెరుగయ్యే అవకాశం ఉంది.

– కిషన్, జిల్లా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్

సమస్యలు తొలగిపోయాయి



జోగిపేట బాలికల జూనియర్ కళాశాలలో చాలా కాలంగా పోస్టుల భర్తీ లేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రస్తుతం కళాశాలకు 12 పోస్టులు మంజూరయ్యాయి. ప్రిన్సిపాల్, 7 జూనియర్ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మంజూరయ్యాయి. ప్రస్తుతం రెండు గ్రూపుల్లోనే అడ్మిషన్లు తీసుకున్నాం. పోస్టుల మంజూరుతో సమస్యలు తొలగిపోయాయి.

– వెంకట్‌రెడ్డి, బాలికల జూనియర్ కళాశాల జోగిపేట

'గ్రామజ్యోతి'కి గ్రహణం

▶మొదటిపేజీ తరువాయి



తక్కడపల్లిలో మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త

ప్రతినిధులు ఆర్భాటంగా ఒకరితో ఒకరు పోటీ పడి మరీ గ్రామజ్యోతి కమిటీల్లో సభ్యులుగా చేరారు. ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి.. గ్రామాల్లోని సమస్యలను గుర్తించగా, మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 'మన ఊరు –మన ప్రణాళిక'లో భాగంగా కూడా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంత చేసినా నిధుల విడుదలలో జాప్యంతో అభివృద్ధి పూర్తిగా పడకేసింది. పలు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వల పునరుద్ధరణ, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా నిధులు లేక ఏ ఒక్క సమస్యా పరిష్కారానికి నోచుకోవడం లేదు.

పేరుకే కమిటీలు..

గ్రామజ్యోతిలో విద్య, వైద్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యవసాయం, సామాజిక భద్రత, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన, సహజ వనరుల నిర్వహణ, పేదరిక నిర్మూలనను ప్రధానాంశాలుగా చేర్చారు. గ్రామసభలోనే ఊరి ప్రణాళిక తయారు చేసుకుని ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. వీటి అమలుకు ఏడు కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీని ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసినా అవి కాగితాలకే పరిమితమయ్యాయనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనవరి 21వ తేదీ వరకు షెడ్యూల్ వేసుకొని గ్రామ సభలు కొనసాగించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కమిటీ సభ్యులు అభివృద్ధిపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు.

అభివృద్ధికి నిధుల కరువు

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దామని ఉన్నా గ్రామజ్యోతి పథకం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. కమిటీలు వేసి రెండున్నర సంవత్సరాలు అవుతోంది. 14వ ఫైనాన్స్‌లో ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా విద్యుత్ బిల్లులు పాత బకాయిలున్నాయని తిరిగి తీసుకుంది.

– విఠల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు

ప్రతిపాదనలు పంపించాం..



గ్రామజ్యోతి పథకానికి నిధులు లేక కమిటీ సభ్యులు పట్టించుకోవడం లేదు. డంపింగ్ యార్డులను ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిపాదనలు పంపించాం. గ్రామజ్యోతి కమిటీలకు నిధులు వస్తే అభివృద్ధి వేగవంతమవుతుంది.

– నాగలక్ష్మి, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ

ఆన్‌లైన్ జూదంతో చిత్తు

- అత్యాశతో జేబులు ఖాళీ చేసుకుంటున్న యువత
- వస్తే రూ.వందల్లో.. పోతే రూ. వేలల్లో
- సరదాగా ఆరంభమై వ్యసనంగా మారుతున్న వైనం



అక్కన్నపేట(హుస్నాబాద్): ఇంటర్నెట్ కేంద్రాలు.. పర్సనల్ కంప్యూటర్లు.. ల్యాప్‌టాప్‌లు.. ట్యాబ్‌లు ఇలా అందుబాటులో ఉన్న సాధనాలను ఉపయోగించుకుని ఆన్‌లైన్ జూదమాడుతున్న యువత చిత్తవుతోంది. ఆన్‌లైన్ జూదంలో డబ్బు సంపాదిద్దామని అత్యాశతో సొమ్ములు పోగొట్టుకునే వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. సులభంగా డబ్బు సంపాదించుకోవాలని ఆశించేవారు ఈ మాయలో పడిపోతున్నారు. సరదాగా ఆరంభమయ్యే ఆన్‌లైన్ జూదం చివరికి వ్యసనంగా.. ఓ వ్యాపకంగా మారిపోవడంతో కుమిలిపోతున్నవారు ఎందరో ఉన్నారు. ఫోన్లలో, ఫేస్‌బుక్, వెబ్‌సైట్లకు వెళ్లినా దర్శనమిచ్చే ప్రకటనలు అన్నివర్గాల వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. సరదాగా ఆరంభమయ్యే ఆన్‌లైన్ రమ్మీ ఆట వ్యసనంగా మారి జేబులు ఖాళీ చేస్తోంటే అనేక మంది తేలుకుట్టిన దొంగలా తల్లడిల్లిపోతున్నారు. చేతులారా చేసుకుంటున్న తప్పిదం కావడంతో బయటికి చెప్పలేక తమలో తామే మధనపడుతున్నారు.

కాలక్షేపం పేరుతో..

పెద్ద చేపలను పట్టడానికి చిన్న చేపను ఎర వేసిన చందంగా ఆన్‌లైన్ రమ్మీ పేకాట ఆరంభంలో సులభంగా రూ.వందల్లో సంపాదన తెచ్చిపెడుతోంది. అదే పనిగా ఆన్‌లైన్ రమ్మీ ఆడి ఆడి రూ. వందల్లో ఆదాయం పొందడానికి బదులు వేలు, లక్షల్లో డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కాలక్షేపంతోపాటు మొదట్లో కాసులు కురిపించిన రమ్మీ మెల్లమెల్లగా జనం జేబులు ఖాళీ చేస్తోంది. కాలక్షేపం నుంచి వ్యసనంగా మారి రూ.వేలల్లో జేబులు ఖాళీ అవుతున్నా ఆట మానుకోలేని దుస్థితి చాలా మందిలో కనిపిస్తోంది.

కనిపించని నిఘా వ్యవస్థ..

సమాజంలో ఇతర నేరాలకు జవాబుదారీతనం వహించే శాఖలు, విభాగాలు యంత్రాంగాల తరహాలో ఆన్‌లైన్ మోసాలను నియంత్రించే వ్యవస్థ ప్రత్యేకంగా లేకపోవడంతో మోసాలు పెరిగితున్నాయి. సామాన్యుల్లో ఉండే ఆశను ఆసరాగా చేసుకుని వల విసిరే ఈ ఆన్‌లైన్ రమ్మీ తరహా మోసాలపై ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా తెలియని పరిస్థితి ఉంది. సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు ఫోన్ నంబర్లు తప్ప ప్రత్యేక విభాగం లేకపోవడంతో మోసాలకు మరింత దారి తీస్తోంది.

చట్టబద్ధత లేకున్నా..

ఈ ఆన్‌లైన్ జూదానికి ఎలాంటి చట్టబద్ధత లేకపోయినా యథేచ్ఛగా దాని హవా కొనసాగుతూనే ఉంది. లెక్కకు మించిన వెబ్‌సైట్ల పేరుతో పుట్టుకొచ్చే ఆన్‌లైన్ రమ్మీ ఆకర్షణలు దర్జాగా జేబులు ఖాళీ చేస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ, జాదాల్లో సొమ్ములు పోగొట్టుకుంటున్న వారు దాన్ని మోసంగా కాక తమ దురదృష్టంగా భావించడం ఒక కారణమవుతోంది. అదే వారిని మళ్లీ మళ్లీ మోసపోయేలా చేస్తోంది.

అవగాహన లేకపోవడంతో..

అత్యాశతోపాటు ఆన్‌లైన్ నిబంధనలపై ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా సొమ్ములు గుల్ల చేసే కార్యక్రమానికి పెద్ద ఆసరాగా నిలుస్తోంది. ఆన్‌లైన్ ద్వారా తమ బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసే ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దాదాపు అధిక సంఖ్యంలో ఇంటర్నెట్ వినియోగదారులకు తెలియడం లేదు. దీంతో తాము నష్టపోతే ఏం చేయాలో తెలియని అయోమయం చాలా మందిలో ఉంది.

అనుమతి లేదు..

ఆన్‌లైన్ డబ్బుతో ఆడే పేకాటకు చట్టబద్ధత లేకపోవడంతోపాటు అనుమతి లేదు. ఇలా ఆన్‌లైన్‌లో పేకాట ఆడడం చట్టరీత్యా నేరమే. అత్యాశతో ఆన్‌లైన్ రమ్మీ ఆడి జేబులు ఖాళీ చేసుకోకుండా జాగ్రత్త వహించాలి. ఇలాంటి చెడు వ్యసనాలపై యువత మక్కువ పెంచకోకుండా ఉండాలి.

– ఏసీపీ మహేందర్, హుస్నాబాద్

ఆటోలోంచి జారిపడి యువకుడి మృతి



సాయికుమార్‌గౌడ్ (ఫైల్)

నంగునూరు(సిద్దిపేట): ఆటోలోంచి జారి పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి నంగునూరులో చోటు చేసుకుంది. మద్దూర్ మండలం జాలపల్లి గ్రామానికి చెందిన ఐలేని సాయికుమార్‌గౌడ్ (19) స్వంత పనిపై నంగునూరు వచ్చాడు. పనులు ముగించుకొని ఆటోలో ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామ శివారులోని తెల్లకుంట బావి వద్ద ఆటోలో నుంచి జారి కింద పడడంతో సాయికుమార్‌గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు రాజగోపాల్‌పేట ఏఎస్ఐ శంకర్‌నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

మృతుడు మరిముచ్చాల వాసి

కొమురవెల్లి(సిద్దిపేట): సిద్దిపేటలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మండలంలోని మరిముచ్చాలకు చెందిన చదరపల్లి యాదగిరి(26) మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మరిముచ్చాలకు చెందిన చదరపల్లి యాదగిరి సిద్దిపేటలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పాఠశాలలో డిసెంబర్ 31న జరిగిన కార్యక్రమం ముగిసిన తర్వాత సిద్దిపేట నుంచి మరిముచ్చాలకు బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుకాల నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ వంగ రాణి, ఎంపీటీసీ సభ్యురాలు పుల్లం అనురాధ, మాజీ సర్పంచ్ పుల్లం భిక్షపతితో పాటు పలువురు గ్రామస్తులు పరామర్శించి నివాళులర్పించారు.

ఒకరిని బలిగొన్న గుర్తుతెలియని వాహనం

సంగారెడ్డి రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కవలంపేట శివారులో సోమవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ యాదవరెడ్డి కథనం ప్రకారం పుల్‌కల్ మండలం వెండికోల్‌కు చెందిన తలారి వీరేశం(48) సోమవారం తెల్లవారుజామున రుద్రారం నుండి వెండికోల్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో బైక్ డివైడర్‌ను ఢీకొంది. వెంటనే దూసుకువచ్చిన గుర్తు తెలియని వాహనం వీరేశం పైనుంచి వెళ్లింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వెండికోల్‌లో విషాదం

పుల్‌కల్(అందోల్): సంగారెడ్డి మండల పరిధిలోని కవలంపేట శివారులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పుల్‌కల్ మండలంలోని వెండికోల్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాదం అలుముకుంది. దీంతో గ్రామానికి చెందిన యువకులు సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మృతుడు తలారీ వీరేశం(25) మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించే ప్రదేశానికి తరలి వెళ్లారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించిన క్రమంలో గ్రామంలో కొత్త సంవత్సరం సందడి కనిపించలేదు. వీరేశం గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండేవాడు. హత్నూర మండలంలోని అర్చీ ఫార్మా పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. దీంతో ఆదివారం డ్యూటీకి వెళ్లిన వీరేశం తన స్నేహితులతో కలిసి గ్రామానికి రాకుండా రుద్రారంలోని బావ వద్దకు వెళ్లాడని మృతుడి స్నేహితులు తెలిపారు. రాత్రి అక్కడే ఉండి ఉదయం ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. అతడి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు.

సంగారెడ్డి జిల్లాలో 97 డ్రంకెన్ డ్రైవ్ కేసులు

సంగారెడ్డి జోన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎలాంటి అపశృతులు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు సోమవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించి మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 97 కేసులు నమోదు కాగా అత్యధికంగా సంగారెడ్డి సబ్ డివిజన్‌లో 50, పటాన్‌చెరు సబ్ డివిజన్ పరిధిలో 47 కేసులు నమోదయ్యాయన్నారు. అవి జోగిపేటలో 5, సంగారెడ్డి టౌన్ 5, సంగారెడ్డి రూరల్ 2, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పరిధిలో 25, కొండాపూర్‌లో 7, సదాశివపేట పరిధిలో 6 కేసులు నమోదు అయ్యాయన్నారు. పటాన్‌చెరు సబ్ డివిజన్ పరిధిలో పటాన్‌చెరు 1లో 10, బీడీఎల్ భానురులో 10, హత్నూరలో 7 కేసులు నమోదు అయ్యాయి.

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని వ్యక్తి మృతి



పంపాడు ఈశ్వరప్ప(ఫైల్)

సదాశివపేట(సంగారెడ్డి): ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో పంపాడు ఈశ్వరప్ప (47) అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డు వైజంక్షన్ వద్ద చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాయికోడ్ మండల కేంద్రానికి చెందిన మృతుడు ఈశ్వరప్ప వృత్తి రీత్యా వంట మనిషి. ఆదివారం ఉదయం అందోల్‌లో జరిగే శుభకార్యంలో వంట చేసేందుకు వెళ్లి తిరిగి సాయంత్రం రోయికోడ్ పయనమయ్యాడు.

ఈ క్రమంలో సదాశివపేట పట్టణ పరిధిలో ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఈశ్వరప్పను చికిత్స కోసం 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య నలుగురు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సంగారెడ్డి ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఆయన చెప్పారు.

ప్రమాదవశాత్తు వాగులో పడి..

వివాహిత బలి



వాగులో తేలియాడుతున్న యశోద మృతదేహం

హవేళిఘణాపూర్(మెదక్): ప్రమాదవశాత్తు ఓ వివాహిత వాగులో పడి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హవేళిఘణాపూర్ గ్రామానికి చెందిన యశోద (26)ను మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన పిల్లి గోపాల్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. కాగా వీరికి ఐదేళ్లలోపు ఇద్దరు సంతానం. యశోద ఆదివారం మధ్యాహ్నం సర్దన గ్రామ శివారులోని ఐలేరు వాగులో బట్టలుతికేందుకు వెళ్లింది. కాగా సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామ పరిసర ప్రాంతాల్లో వెతికారు. సోమవారం ఉదయం ఐలేరు వాగులో యశోద నీటిపై తేలియాడుతుండడాన్ని గమనించిన గ్రామస్తులు విషయాన్ని కుటుంబీకులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో హవేళిఘణాపూర్ ఎస్ఐ శ్రీకాంత్, మెదక్ మండల ఎస్ఐ లింబాద్రి, హవేళిఘణాపూర్ ఏఎస్ఐ విఠల్, వీఆర్ఓ ఆనంద్, కానిస్టేబుల్ జయానంద్, తాహెర్ ఆలీలు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. యశోద కాలుజారి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతురాలికి ఐదేళ్ల కూతురు శ్రీవాణి, సంవత్సరం కొడుకు డింపు ఉన్నారు. యశోద మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



మంగలి లింగయ్య (ఫైల్)

పెద్దశంకరంపేట(మెదక్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన మంగళి లింగయ్య(70) ఆదివారం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుండి వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగయ్య కాలుకు, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
25.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదపాదపద్మారా'దన



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు స్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు శ్రీస్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి శ్రీస్వామి వారి నిత్య కల్యాణం.
రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).
ఆలయంలో మంగళవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 82 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 26 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





కోళ్ల పెంటతో కోటి లాభాలు

Padi-Panta

కోళ్ల ఎరువుపై మక్కువ చూపుతున్న రైతులు



నిజాంపేట(మెదక్): సేంద్రియ ఎరువుల వాడకంతో ఆరోగ్యకరమైన, నాణ్యమైన పంటలు పొందొచ్చంటున్నారు పలువురు రైతులు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి. దీంతో పంట సాగుకు పెట్టుబడులతో అధిక లాభాలు పొందవచ్చు. పశువులు, మేక, గొర్రెల ఎరువులే కాకుండా కోళ్ల పెంట కూడా ఉపయోగపడుతుంది. కానీ రైతులకు ఈ ఎరువుపై అవగాహన లేక ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఒక్క లారీ లోడ్ కోళ్ల ఎరువు విలువ సూమారు వేలల్లో ఉంటుంది. రైతులు ఈ కోళ్ల ఎరువును వృథా చేయకుండా ఒక దగ్గర జమ చేసుకోవాలి. ఈ ఎరువు వల్ల అనేక లాభాలున్నారు ఏఓ ప్రేమ్‌కుమార్.

పంటలకు ఎంతో మేలు

ముఖ్యంగా వరి పంట సాగులో ఈ కోళ్ల ఎరువును వాడినట్లయితే నత్రజని లభ్యమయ్యే పాస్ఫరస్‌ను పెంచుతుంది. భూమిని సారవంతం చేస్తుంది. కూరగాయలు, పండ్ల తోటలకు ఈ ఎరువు ఎంతగానో దోహదపడుతుంది. ఒక టన్ను పక్షి రెట్ట ఎరువు 100 కిలోల యూరియా, 150 కిలోల ఎస్ఎస్‌పీ, 50కిలోల పొటాష్, 125 కిలోల కాల్షియం కార్బొనేట్, 30 కిలోల సల్ఫర్, 12 కిలోల సోడియం క్లోరైడ్, 10 కిలోల మెగ్నిషయంతో సమానంగా ఉంటుంది.

భూసారం పెరుగుతుంది



కోళ్ల ఎరువుతో భూసారం పెరిగి అధిక దిగుబడిని సాధించవచ్చు. రసాయనిక ఎరువుల కంటే ఈ విధంగా సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను పంటలను పండించడం చాలా మంచిది.

–శెనిగపల్లి రాజ్యం, రైతు, నిజాంపేట

సేంద్రియ ఎరువులు వాడాలి..



రైతులు భూసారం పెంచుకోవడానికి సేంద్రియ పద్ధతులు ఉపయోగించుకోవాలి. దీనిలో భాగంగా కోళ్ల ఎరువును కూడా పంటలకు ఉపయోగించుకోవచ్చు. సేంద్రీయ ఎరువుల వలన పంట దిగుబడి పెరుగుతుంది.

–యాదగిరి, వ్యవసాయ అధికారి, నిజాంపేట



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021

పాత బస్టాండ్‌లో వసతులు నిల్

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని పాలకులు



సంగారెడ్డి పాత బస్టాండ్

సంగారెడ్డి టౌన్:జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ ఆవరణలో వర్షం పడితే నిలబడటానికి సైతం ఇబ్బందికరంగా ఉంటోంది. బస్టాండ్ నలువైపులాల గోడలు లేకపోవడం, కేవలం కూర్చొనేందుకు మాత్రమే ఏర్పాట్లు ఉన్నాయి. వంద మందికి మించితే ఎక్కడ నిలబడాలో తెలియని పరిస్థితి ఉదయం వేళలో వేలాది మంది విద్యార్థులు, ప్రయాణికులు, రైతులు, ఉద్యోగులు ఈ బస్టాండ్ నుండి ప్రయాణాలు సాగిస్తుంటారు. రాత్రి వేళలో రెండు గంటల వరకు నారాయణఖేడ్ వెళ్లే ప్రయాణికులుంటారు. బస్టాండ్‌లో సెక్యూరిటీ లేకపోవడంతో పశువులతో పాటు పోకిరిలు , తాగుబోతులు వీర విహారం చేస్తుంటారు. దీంతో సామాన్యులు నిలబడలేని పరిస్థితి. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సులభ్‌కంప్లెక్స్ వద్దకు వెళ్లాలంటేనే వాంతులు వచ్చే పరిస్థితి ఉంటుంది. అపరిశుభ్రత కొట్టోచ్చినట్లు పరిసరాలు దర్శనమిస్తున్నాయి. గతంలో స్థానిక ప్రజాప్రతినిధులు బస్టాండ్‌ను పునర్ నిర్మించేందుకు హామీలు ఇచ్చినప్పటికి అమలుకు నోచుకోలేదు. పటాన్‌చెరు బస్టాండ్ తరహాలోనే అన్ని వసతులతో నూతనంగా బస్టాండ్‌ను నిర్మించాల్సిన అవసరం ఉంది. సరైన సౌకర్యాలు లేక ప్రజలు కొత్త బస్టాండ్ పరిసరా ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తుండగా అక్కడ కొత్త కాలనీలు మూడు దశాబ్దాలుగా ఏర్పడుతూనే ఉన్నాయి. బస్టాండ్ సౌకర్యం సరిగా లేకపోవడంతో విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు , సినిమా హాళ్లు కొత్తబస్టాండ్ వైపు తరలివెళ్లాయి. బస్టాండ్‌ను పునః నిర్మిస్తే పాత పట్టణానికి పూర్వ వైభవం వచ్చి మార్కెట్ కళకళలాడే అవకాశం ఉంది. దీనికి తోడు ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకని ఐదు దశాబ్దాలకు పైగా నిర్మించిన స్థానంలో కొత్త బస్టాండ్ భవననిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఏంతైన ఉంది. ఆర్టీసీకి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా ఆ ప్రాంత అభివృద్ధి దోహదపడే విషయం అయినందున వెంటనే సంబందిత అదికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణానికి పూనుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి



పాత బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి. బస్సులు, ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంది .అధికారులు స్పందించాలి.

– దోమల విజయ్‌కుమార్, స్థానికుడు



సంగారెడ్డి జోన్:పట్టణంలోని మంజీర నగర్‌లో అంతర్గత రహదారలు సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి. రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

కనీస వేతనాల సవరణకు ఆందోళనలు: బీఎంఎస్



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

సంగారెడ్డి జోన్ : కార్మికుల కనీస వేతనాల సవరణకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉద్ధృతం చేస్తామని జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సంఘటనా కార్యదర్శి విజయ్‌లు హెచ్చరించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో దశాబ్దంకితం ఉన్న కనీస వేతనాలే కార్మికులకు దిక్కు అయ్యాయన్నారు. ఇదే సమయంలో నిత్యావసర సరుకుల ధరలు వంద రేట్లు పెరగడంతో కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కొత్త రాష్ట్రంలో కనీస వేతనాలు పెరుగుతాయకుంటే నాలుగేళ్లు అయినా కనీస వేతనాల పెంపు ఊసే లేదన్నారు. ప్రభుత్వ ఖజానపై వేల కోట్ల రూపాయాల ఆర్థిక భారం పడుతున్న సీఎం అన్ని వర్గాలకు విచ్చలవిడిగా హామీలు గుప్పిస్తున్నారన్నాని పేర్కొన్నారు. కనీస వేతనలు పెంచడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం లేకపోయిన యాజమాన్యాలకు అనుకులంగా వ్యవహకరిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, సభ్యులు మండలిలో తీర్మానం చేసి ముఖ్య కార్యాలయానికి పంపి ఏడాది పైగా కాలం గడిపినా ఇప్పటి వరకు సంతకం చేయక పోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. జిల్లాలో అనేక పరిశ్రమలు మూతపడ్డయని, ఏ ఒక్క పరిశ్రమ కూడా పునః ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

న్యూస్ బాక్స్

ఘనంగా అయ్యప్ప పడి పూజ



సంగారెడ్డి టౌన్ : హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఆదివారం తన స్వగృహంలో నిర్వహించారు. ఉదయం సత్యనారాయణ వ్రతం నిర్వహించి, రాత్రి 12 గంటలకు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2018కి స్వాగతం పలుకుతూ పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీశైలం గౌడ్, గంగాధర్‌శర్మ, గంగారాం, రాములు, చంద్రప్రకాశ్, రవికాంత్, సతీష్, జయప్రకాశ్ , మురళీతో పాటు పలువురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు



హత్నూర(సంగారెడ్డి): గ్రామాల్లోని పశువులన్నింటికి గాలికుంటు నివా రణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని వెటర్నరీ డాక్టర్ సంతోష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గాలికుంటు నివారణ టీకాలను పశువులకు వేశారు. ఈ నెల 13 వరకు గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి గాలికుంటూ నివారణ టీకాలను వేస్తున్నామని ఆయన తెలిపారు. పశువులు ఉన్న రైతులు ఈ టీకాలు వేయించాలని సూచించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యార్థుల సంక్షేమానికి కృషి

సంగారెడ్డి రూరల్:హాస్టల్ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. మండల పరిధిలోని చింతల్‌పల్లిలోని ఆనంద నిలయం హాస్టల్‌లో సోమవారం రాత్రి 64 మంది విద్యార్థులకు స్వెట్టర్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో (హాస్టల్స్) ఉండే విద్యార్థులకు ప్రభుత్వం సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారాన్ని అందజేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో దొడ్డుబియ్యం అన్నంతో పాటు మెనూ కూడా సరిగ్గా ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేసేందుకు సన్నబియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. విద్యార్థులకు ఆహారం అందజేసే మెనూలో కూడా మార్పులు తీసుకువచ్చి వారానికికోసారి మాంసాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు చలికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు స్వెట్టర్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు తాను హాస్టల్‌లోనే నిద్రించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ పావనివెంకటేశ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ లక్ష్మి , టీఆర్‌ఎస్‌నాయకులు వెంకటేశ్వర్లు, రాజేందర్‌నాయక్, శ్రీనివాస్‌చారి , హాస్టల్ వార్డెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సదుపాయలు కల్పించాలి



సంగారెడ్డి రూరల్:మున్సిపల్ పరిధిలోని గణేశ్‌నగర్‌లో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు లేక తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల మధ్య మురుగు నీరు నిలవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కాలనీపై దృష్టి సారించి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

–సురేందర్, గణేశ్‌నగర్

నష్టపరిహారం చెల్లించాలి

సంగారెడ్డి జోన్: గులాబీ రంగు పురుగుతో నష్టపోయిన పత్తి రైతులకు, దోమపోటుతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం భారతీయ కిసాన్ సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ చెరుకు ట్రాక్టర్లు, లారీలు సంగారెడ్డి పట్టణంలో నుంచి రావడం నిషేధం ఉన్నందున రైతులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని సంగారెడ్డి పట్టణానికి రింగు రోడ్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ పరిధిలోని చెరుకు రైతులకు రెగ్యూలర్‌గా పర్మిట్‌లు ఇవ్వాలని, ప్లానిటేషన్ పెరుగుటకు రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర సంఘటన కార్యదర్శి దినేష్ కులకర్ణి, జనవరి 19న సంగారెడ్డి జిల్లా కార్యాలయానికి వస్తున్నందున కిసాన్ సంఘ్ సభ్యులతోపాటు ఖచ్చితంగా రైతులందరూ హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్‌సంఘం జిల్లా అధ్యక్షులు బి.నర్సింహారెడ్డి, మురళీధర్‌రెడ్డి, సదానందరెడ్డి, యాదగిరిరెడ్డి, వీరప్ప, జగదీశ్వర్, ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

కొండెక్కిన చికెన్


జోగిపేటలోని చికెన్ కట్ చేస్తున్న వ్యాపారి


గుడ్లు పంపిణీ చేస్తున్న వ్యాపారులు

జోగిపేట(అందోల్): చికెన్ ధర ఒక్కసారిగా పెరిగింది. గుడ్డ ధర మాత్రం కాస్త తగ్గింది. వారం రోజులుగా చికెన్ ధర పెరుగుతూ వస్తోంది. కిలోకు రూ.60 నుంచి 70 వరకు పెరిగింది. ప్రస్తుతం కోడి ధర కిలో లైవ్ రూ.120, మాసం ధర కిలోకు రూ.180 చొప్పున విక్రయిస్తున్నారు. చలి కాలం కావడంతో ధరలు పెరిగినట్లుగా వ్యాపారస్తులు చెబుతున్నారు. చలికి తట్టుకోక చాలా వరకు పౌల్ట్రిఫాంలల్లో కూడా కోళ్లు వివిధ కారణాలతో తగ్గిపోయినట్లు తెలుస్తోంది. నెల, రెండు నెలల క్రితం గుడ్డు ధర రూ.6కు ఎగబాకగా ప్రస్తుతం గుడ్డు ధర రూ.3.81 కు హోల్‌సేల్ ధరలకు లభిస్తున్నాయి. దుకాణాలల్లో రూ.4.50 నుంచి రూ.5 వరకు విక్రయిస్తున్నారు. ధర పెరగడంతో వారం రోజులుగా విక్రయాలు తగ్గినట్లుగా విక్రయదారులు చెబుతున్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అధిక ధర అయినా చికెన్ విక్రయాలు జోరుగా సాగాయి.

మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం?

- ఆలస్యంగా వెలుగులోకి..
- నిందితుడిపై కిడ్నాప్, నిర్భయ చట్టం కింద కేసు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అభంశుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన రామచంద్రాపురం పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం జీవనోపాధి కోసం కొన్నేళ్ల క్రితం రామచంద్రాపురం వలస వచ్చింది. కూలీనాలి చేసి జీవిస్తున్న దంపతులకు మూడేళ్ల కూతురు ఉంది. ఆదివారం రాత్రి తల్లి కూతురును తీసుకొని పట్టణంలోని సంతకు వెళ్లింది. సంతలో చిన్నారి తప్పిపోయింది. అదే సమయంలో ఓ వ్యక్తి (50) ఏడుస్తున్న చిన్నారికి బిస్కెట్లు ఇచ్చి పట్టణంలోని భెల్ ఆర్టీసీ డిపో వెనుక ఉన్న పొదల్లోకి తీసుకెళ్లాడు. మద్యం మత్తులో అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారి ఏడుపు అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బందికి వినపడడంతో వారు అటు వైపు వెళ్లగా నిందితుడు పరారయ్యాడు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చెరుకున్న పోలీసులు చిన్నారిని చికిత్స నిమిత్తం నగరంలోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అత్యాచారం చేసిన వ్యక్తిని అమీన్‌పూర్ పరిధిలోని ఇసుకబావికి చెందిన శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. నిందితుడిపై కిడ్నాప్, అత్యాచారం, నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ భాస్కర్ తెలిపారు.

గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ కన్నుమూత

సంగారెడ్డి రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ యాదవరెడ్డి కథనం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన గులాం రసూల్(50) కవలంపేటలోని తన చెల్లెలి వద్దకు వచ్చి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఆదివారం సాయంత్రం బస్‌స్టాప్ వద్ద నిలబడ్డాడు. ఈ క్రమంలో వేగంగా దూసుకొచ్చిన గుర్తు తెలియని వాహనం అతడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రసూల్‌ను హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుమారుడు శేఖ్ అఫ్సర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దేవీప్రసాద్‌ను కలిసిన టీఎన్‌జీఓ నేతలు


దేవీప్రసాద్‌ను కలిసిన అధ్యక్ష, కార్యదర్శులు

సంగారెడ్డి జోన్ : రాష్ట్ర బ్రూవరీస్ చైర్మన్ దేవీప్రసాద్, టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్‌ను తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు. హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓ కేంద్ర కార్యాలయంలో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు సుశీల్‌బాబు, ప్రధాన కార్యదర్శి జావేద్ అలీ, సిద్దిరాం, గౌస్, షకీల్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాలపై సంతృప్తి


వలంటీర్లతో మాట్లాడుతున్న చంద్రు

నారాయణఖేడ్: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు చేపట్టిన సేవా కార్యక్రమాలు రాష్ట్ర సమన్వయకర్త, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు చంద్రు సోమవారం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని తుర్కాపల్లి గ్రామంలో వారం రోజులుగా ఖేడ్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. శిబిరం వివరాలను అడగి తెలుసుకున్నారు. వలంటీర్లు గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని వీధులను శుభ్రపర్చారు. రోడ్ల పక్కన పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట


సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

సంగారెడ్డిజోన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 2వ తేదీ నుంచి 23 వరకు గ్రామాల్లో సర్వేలు చేస్తున్నట్లు టీమాస్ జిల్లా నాయకులు సాయిలు అన్నారు. సోమవారం కేవల్ కిషన్ భవన్‌లో సంగారెడ్డి మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సైతం గ్రామ గ్రామాన సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకుంటామన్నారు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు వచ్చిన సమస్యలపై స్థానిక మండల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దళిత , గిరిజన, వెనుకబడి తరగతులు, వ్యవసాయం, కార్మికులు, కూలీలు, విద్యార్థులు , నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దళితులకే సక్రమంగా వినియోగించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం సబ్సిడి కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీయువకులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణ, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

సదాశివపేట(సంగారెడ్డి): విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన కూరగాయల నర్సింలు(33) స్థానికంగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో గ్రామ పరిధిలోని బండ్లబాట మీదుగా బైక్‌పై సదాశివపేట పట్టణానికి వస్తుండగా మార్గమధ్యలో విద్యుత్ వైరు తెగిపడింది. దీంతో రైతు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతురాలి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి తెలిపారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..



ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*

తెలంగాణలోనే తొలి కర్మాగారం..



ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతోపాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

గిరిజనులకు కిలోకు రూ.140

న్యూ ఇయర్ జోష్

2018 ఆంగ్ల సంవత్సరానికి సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా లవాసులు ఆనందోత్సాహాల మధ్య స్వాగతం పలికారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు మేల్కొని సంబరాలు జరుపుకున్నారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేసి రోడ్లపై కేరింతలతో ఉత్సాహంగా గడిపారు. సోమవారం పిక్నిక్ స్పాట్లలో కొందరు ఎంజాయ్ చేయగా, ఆలయాల్లో భగవంతుడి సన్నిధిలో మరికొందరు గడిపి కొత్త ఏడాదిని ఆహ్వానించారు. చర్చిలు, గుడుల్లో భక్తులు పూజలు చేశారు. చిన్నారులు, మహిళలు, యువత ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.




మెదక్ మున్సిపాలిటీ: నవాబుపేట వీధిలో యువత సంబరాలు


రేగోడ్(మెదక్): రేగోడ్‌లో ఆదివారం అర్ధరాత్రి న్యూ ఇయర్ నృత్యాలు


కోమటి చెరువు కట్టపై ఆనందంగా గడుపుతున్న జనం


కోమటిచెరువు ట్యాంక్‌బండ్‌పై సందడి


కోమటిచెరువుపై సెల్ఫీ దిగుతున్న యువకులు


గజ్వేల్‌రూరల్(గజ్వేల్): గజ్వేల్‌లో జరిగిన కొత్త సంవత్సర వేడుకల్లో ఎస్‌ఐ కమలాకర్


సిద్దిపేట కోమటిచెరువుపై కేరింతలు కొడుతున్న యువకులు


కాడిపల్లి(నర్సాపూర్): కాడిపల్లి సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు


రాంచంద్రపురం(పటాన్‌చెరు): కేక్ కట్‌చేస్తున్న బండ్లగూడ సర్పంచ్ జయమ్మ


రాయికోడ్(అందోల్): ఆనందంతో చిందులు వేస్తున్న యువకులు


మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలం దుదగొండలో నూతన సంవత్సర జోష్

కార్పొరేట్‌కు దీటుగా..

- ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిజిటల్ విద్యాబోధన
- కొత్త పుస్తకాలతో గ్రంథాలయం
- అన్ని గ్రూప్‌లకు పూర్తి స్థాయి లెక్చరర్లు
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

నర్సాపూర్‌రూరల్:

కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నిర్మించిన కొత్త భవనంలోకి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను షిఫ్ట్ చేసి విద్యాబోధన ప్రారంభించారు. అన్ని హంగులతో నూతన భవనంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతోపాటు లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో 2008 వరకు ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పై చదువుల కోసం ఇబ్బందులు పడేవారు. ఇంటర్ పూర్తి చేసుకున్న ఇక్కడి విద్యార్థులు 50కిలో మీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్ లేదా 29 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డి తదితర దూర ప్రాంతలకు వెళ్లి డిగ్రీ చదువుకునేవారు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మొరపెట్టుకున్నారు. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతారెడ్డి నర్సాపూర్‌కు 2008లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారు. 2008–09 విద్యా సంవత్సరంలో డిగ్రీ కళాశాల అడ్మిషన్లు తీసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్ట్‌ల పద్ధతిన కొనసాగించారు. ఇలా ఈ విద్యా సంవత్సరం నవంబర్ 30వరకు డిగ్రీ కళాశాల షిఫ్ట్ పద్ధతిన కొనసాగింది. స్వంత భవనం లేకపోవడంతోపాటు కనీస సదుపాయాలు లేక షిఫ్ట్ పద్ధతిలో 8 సంవత్సరాలు కొనసాగింది. డిగ్రీ కళాశాల మంజూరు చేసిన సమయంలోనే మాజీ మంత్రి సునీతారెడ్డి కళాశాల భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించారు. స్థానికంగా అనువైన స్థలం అందుబాటులో లేకపోయింది. దీంతో మెదక్–నర్సాపూర్ రహదారిలో పెద్దచింతకుంట గేటు సమీపంలో నాలుగు ఎకరాల్లో స్థలం కేటాయించి భవనం నిర్మించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తోడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు వంటి ప్రక్రియలతో సకాలంలో భవనం పూర్తి కాలేదు.


కొత్త భవనంలో ఆనందంగా విద్యార్థులు

ఇప్పటికీ ఇంకా కొన్ని గదులు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు పూర్తి చేశారు. కొత్త భవనంలో కంప్యూటర్లు, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్‌లు, కార్పొరేట్ స్థాయిలో ఫర్నిచర్ సదుపాయాలను కల్పించి ఎట్టకేలకు ప్రారంభించారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీలో బీజెడ్సీ, ఈ నాలుగు గ్రూపుల్లో మొత్తం 130 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అసంపూర్తి గదులను పూర్తి చేస్తే ఒక్కో గూప్రలో తెలుగు మీడియంలో ఆరు వందల మంది, ఇంగ్లిష్ మీడియంలో సైతం ఆరువందల మంది చొప్పున విద్యను అభ్యసించే సదుపాయం ఏర్పడుతుంది. త్వరితగతిన గదులను నిర్మించి భవిష్యత్ విద్యార్థులకు ఉపయోగపడేలా చేస్తారని ఆశిద్దాం.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి పీజీ చేసే వారికి నజరానా..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ప్రభుత్వ అనుంబంధ యూనివర్సిటీలలో పీజీ చేస్తే ప్రభుత్వం నుండి ఒక్కో విద్యార్థికి రూ. లక్ష నజరానా వస్తుంది. దీంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలలో సైతం మంచి అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదుపాయాలతోపాటు మంచి విద్యా బోధన అందిస్తున్నాం. ప్రతీ విద్యార్థి ప్రైవేట్ మోజులో పడకుండా ప్రభుత్వ కళాశాలలోనే చదువుకోవాలి.

– డాక్టర్ దామోదర్, ప్రిన్సిపాల్


డిజిటల్ తరగతి గది


లైబ్రరీ


పెద్దచింతకుంట వద్ద నిర్మించిన డిగ్రీ కళాశాల భవనం

కుస్తీమే సవాల్


- రాష్ట్రస్థాయి కుస్తీ, చెస్ పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థులు
- 23మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న పీడీ

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు కుస్తీలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. ఈ నెల 10 నుంచి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే కుస్తీ పోటీలకు విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23మంది విద్యార్థులు కుస్తీ, చెస్ పోటీలకు జిన్నారంలోని గిరిజన బాలుర వసతి గృహంలో ప్రత్యేక శిక్షణను తీసుకుంటున్నారు. ఇందుకోసం పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాకారులకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. శిక్షణకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఈ నెల 10 నుంచి 13వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గురుకుల పాఠశాలల రాష్ట్ర స్థాయి ఇంటర్ సొసైటీ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలకు శిక్షణను పొందేందుకు గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో జిన్నారంలోని గిరిజన బాలుర వసతిగృహం పాఠశాలలో సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వారం రోజుల నుంచి ఇక్కడ కుస్తీ, చెస్ పోటీల్లో శిక్షణ పొందుతున్నారు. పాఠశాల పీడీ బాబులాల్ ఆధ్వర్యంలో మొత్తం 23మంది విద్యార్థులలో 19మంది విద్యార్థులకు కుస్తీ, నలుగురికి చెస్‌పోటీల్లో శిక్షణను అందిస్తున్నారు. ఉదయం 5 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 7.30గంటల వరకు శిక్షకులు విద్యార్థులకు కుస్తీ, చెస్ పోటీల్లో శిక్షణను అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నర్సాపూర్, అశోక్‌నగర్, వరంగల్, ఖమ్మం, జిన్నారం, కొడంగల్, చీమన్‌పల్లి, గాంధారీ పట్టణాల్లోని గురుకుల పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు శిక్షణను పొందుతున్నారు.


కుస్తీ పోటీల శిక్షణలో నిమగ్నమైన విద్యార్థులు

రాష్ట్ర స్థాయిలో విజయం సాధిస్తాం



కుస్తీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజయం సాధిస్తా. జిన్నారంలోని గురుకుల పాఠశాలలో మాకు ఉత్తమమైన శిక్షణ అందిస్తున్నారు. ప్రస్తుతం మేం పూర్తి శిక్షణతో ఉన్నాం. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం.

– ఉమేశ్, అశోక్‌నగర్

చెస్‌లో పట్టు సాధిస్తాం



చెస్‌లో తగిన శిక్షణ పొందుతున్నాం. ఇక్కడి ఉపాధ్యాయులు మమ్మల్ని బాగా చూసుకుంటున్నారు. శిక్షకులు కూడా మాకు మెరుగైన శిక్షణ అందిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో తప్పక విజయం సాధిస్తాం. – అశోక్, నర్సాపూర్

పోటీలకు సన్నద్ధం చేస్తున్నాం



రాష్ట్రంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు కుస్తీ, చెస్ పోటీల్లో తగిన శిక్షణ అందిస్తున్నాం. విద్యార్థులు మేం చెప్పిన మెలకువలను పాటిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తారనే నమ్మకం ఉంది.

– బాబులాల్, పీడీ గురుకుల పాఠశాల జిన్నారం

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఆయా జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సరైన పోషక ఆహారాన్ని ఇచ్చేలా చూస్తున్నాం. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు మా పాఠశాలల్లో శిక్షణ ఇచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం సంతోషం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

– సురేష్, ఇన్‌చార్జి ప్రిన్సినాల్

బాగా పని చేయండి

కేక్ కట్ చేసిన ఎస్పీ చందన దీప్తి



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ చందన దీప్తి

మెదక్ మున్సిపాలిటీ: కొత్త సంవత్సరంలో పోలీస్ సిబ్బంది బాగా పని చేసి డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ చందన దీప్తి సూ చించారు. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం తన కార్యాలయంలో ఆమె కేక్ కట్ చేసి పోలీస్ సిబ్బందికి పంచిపెట్టా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా పోలీసు యంత్రాంగం పని చేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారికి పోలీసుల పట్ల మంచి ఉద్దేశ్యం కలిగేలా పాటుపడాలన్నారు. నిజాయితీగా ఉంటూ ప్రజలకు తగిన న్యాయం చేస్తూ డిపార్ట్ మెంట్ కు మంచి గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగరాజు, మెదక్, తూప్రాన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ రూరల్ ఠాణాకు ఆధునిక హంగులు



మోడరన్ పోలీస్‌స్టేషన్‌గా ఎంపికైన మెదక్ రూరల్ ఠాణా

మెదక్‌రూరల్: మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అన్ని హంగులతో ప్రజలకు సేవలందించనుంది. జిల్లాలో ఇది మోడరన్ పోలీస్‌స్టేషన్‌గా ఎంపిక కావడం విశేషం. ఎస్పీ చందన దీప్తి సోమవారం ఈ ఠాణాను సందర్శించారు. ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఫిర్యాదుదారులు స్నేహపూర్వక వాతావరణంలో నేరుగా ఠాణాలకు వచ్చే వి ధంగా చూడనున్నారు. దీని కోసం స్టేషన్ రూపురేఖలను పూర్తిగా మార్చి, అన్ని హంగులతో ఏర్పాటు చేయనున్నారు.

పార్లమెంట్‌లో ఒత్తిడి తేవాలి



మాట్లాడుతున్న బాల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంపీలతో పార్లమెంట్‌లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు ఎ.బాల్‌రాజ్ పేర్కొన్నారు. మెదక్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో సోమవారం బాల్‌రాజ్ విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి దళితులపై చిత్తశుద్ధిలేదని ఆరోపించారు. ఇప్పటికైనా టీఆర్ఎస్ ప్రభుత్వం అఖిలపక్ష నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇందుకోసం ఈ నెల 5వ వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, సిద్దిరాంలు, యాదగిరి, రమేష్, మధు, శంకర్, మల్లేశం, క్రాంతికుమార్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మదిర గ్రామాలకు మోక్షమెప్పుడు?

టీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఉద్దేశంతో సరైన ఆలోచన లేకుండా తొందరపాటుగా జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసింది. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. రెవెన్యూకు సంబంధించిన పనులు ఇతర మండలాల పరిధిలో ఉండటంతో మదిర గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- భౌగోళికంగా ఏర్పడిన చిలప్‌చెడ్ మండలం
- రెవెన్యూ పనులు మాత్రం కౌడిపల్లి మండలంలో..
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న మదిర గ్రామాల ప్రజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): భౌగోళికంగా చిలప్‌చెడ్ మండలంలో 11 గ్రామ పంచాయతీలు, 6 మదిర గ్రామాలు, 18 తండాలు ఉన్నాయి. సంవత్సరం క్రితం కౌడిపల్లి మండలం నుంచి విడిపోయి చిలప్‌చెడ్ మండలంగా ఏర్పాటు చేశారు. నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఆ ఆనందం ఎక్కువ రోజులు నిల్వడం లేదు. నాలుగు మదిర గ్రామాల ప్రజలు నూతన మండలం ఏరాటైందనే సంతోషం కంటే ఎక్కువగా బాధలు పడుతున్నారు. చిలప్‌చెడ్ మండలం రాందాస్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలో దాసుగూడ, లింగరావ్‌గూడ, పైజాబాద్ పంచాయతీ పరిధిలో శేరిఫైజాబాద్, గౌతపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళపల్లి గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల రెవెన్యూ పనుల నిమిత్తం కౌడిపల్లి మండలానికి వెళ్లాల్సి వస్తోంది. చిలప్‌చెడ్ మండలం ఏర్పాటైనా తమకు బాధలు తప్పడం లేదని నాలుగు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతారం గ్రామం బౌగోళికంగా కౌడిపల్లి మండలంలో ఉన్నా... రెవెన్యూ పరిధి మాత్రం చిలప్ చెడ్ మండలంలో ఉంది. దీంతో ఈ గ్రామాల ప్రజలు ఎక్కడ ఏం పనులు చేసుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు. ప్రభుత్వం అర్థంలేని ఆలోచనతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడదం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నా పట్టించుకునే వారే లేరు. సర్పంచ్‌లు సైతం ఈ సమస్య గురించి ప్రశ్నించిన దాఖలాలు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు.



చిలప్‌చెడ్ తహసీల్ కార్యాలయం

మాజీ మంత్రి ధర్నా

ఈ నాలుగు మదిర గ్రామాల రెవెన్యూ పనుల విషయమై మాజీ మంత్రి సునీతారెడ్డి మెదక్–జోగిపేట ప్రధాన రహదారిపై ధర్నా కూడా చేశారు. తహసీల్దార్ స్పందించి ఈ సమస్యను ఉన్నతాధికారులకు విన్నవిస్తామని చెప్పినా నేటికీ అతీగతి లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అస్తవ్యస్తం



చిలప్‌చెడ్ మండలం ఏర్పాటైనా.. దాసుగూడ గ్రామం అస్తవ్యస్తంగా మారింది. రెవెన్యూ పనుల నిమిత్తం చిలప్‌చెడ్ తహసీల కార్యాలయానికి వెళ్తే... కౌడిపల్లి వెళ్లాలని, కౌడిపల్లికి వెళ్తే.. చిలప్‌చెడ్ వెళ్లాలని చెబుతున్నారు. పనులు మాత్రం కావడం లేదు. మా గోడు పట్టించుకునే అధికారులు, పాలకులు కరువయ్యారు.

– రాజు, దాసుగూడ

ఇబ్బందులకు..



నూతన మండలం ఏర్పాటుతో గ్రామాలకు పాలన వ్యవస్థ చేరువైంది. నాలుగు మదిర గ్రామాల ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడా ఏం పని చేసుకోవాలో తెలియని పరిస్థితి. పైగా ప్రయాణభారం ఇబ్బందిగా మారింది. నాలుగు గ్రామాల అభివృద్ధి మాట దేవుడేరుగు. అధికారులు స్పందించాలి.

– అంకం యాదగిరి, లింగారావ్‌గూడ

అధికారులకు విన్నవించాం



చిలప్‌చెడ్ మండలం ఏర్పాటు జరిగే సమయంలో ఆన్‌లైన్ పొరపాట్లు దొర్లాయి. మదిర గ్రామాల వివరాల విషయంలో తప్పిదం జరిగింది. ఈ నాలుగు గ్రామాల సమస్య గురించి ఉన్నతాధికారులకు విన్నవించాం. తొందరలోనే గ్రామాలను మార్పు చేసే విధంగా చేస్తాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

– సాదత్, ఉప తహసీల్దార్

విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం



కేక్ కట్ చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- గురుకుల విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు

తూప్రాన్: రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అ న్నారు. తూప్రాన్ మండలం టోల్‌ప్లాజా సమీపంలోని బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆదివారం రాత్రి ఆయన నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పా ఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అన్ని పాఠశాలలకు సన్నరకం బియ్యం పంపిణీ చేసి మంచి భోజనం అందిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. త్వరలోనే వేడి నీళ్ల కోసం ప్లాంటు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. భారీ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థులతో కలిసి నిద్రించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుమన, ఎంపీపీ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండ ల శాఖ అధ్యక్షుడు ర్యాకల శేఖర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, పెంటాగౌడ్, రమేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన డిప్యూటీ స్పీకర్



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ స్పీకర్ దంపతులు

మెదక్ మున్సిపాలిటీ: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌ను పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు కలిశారు.

బ్రాహ్మణ సంఘం యువజన జిల్లా కన్వీనర్‌గా లింగమూర్తిశర్మ



లింగమూర్తిశర్మ

మెదక్ మున్సిపాలిటీ: బ్రాహ్మణ సంఘం యువజన విభాగం జిల్లా కన్వీనర్‌గా మెదక్ పట్టణానికి చెందిన దేశాయిపేట లింగమూర్తిశర్మ నియమితులయ్యారు. సోమవారం లింగమూర్తిశర్మ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రామాయంపేటలో జరిగిన మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శాస్త్రుల మధుశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

'స్త్రీ'వరం

కోహెడ మండలంలో..

మొత్తం గ్రామాలు	21
మహిళా సంఘాలు	945
గ్రామైక్య సంఘాలు	34
945 గ్రూపుల్లో ఉన్న సభ్యులు	10139
ఇప్పటి వరకు పొందిన రుణాలు	రూ. 6కోట్లు

- స్త్రీ నిధి రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి
- స్త్రీల ఆర్థిక స్వావలంబనకు వరంగా..
- ఇప్పటి వరకు స్వశక్తి సంఘాలకు రూ. 6 కోట్ల రుణాలు

కోహెడరూరల్(హుస్నాబాద్): గ్రామీణ ప్రాంత మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. కోహెడ మండలంలో స్వశక్తి సంఘాల మహిళలు స్త్రీ నిధి రుణాలతో స్వయం ఉపాధి పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ నిధి రుణాలను అందజేస్తోంది. మహిళా గ్రూపులకు ఇచ్చే ఈ రుణాలతో ఎందరో నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది ప్రభుత్వం. ఆర్థిక ఇబ్బందుల్లో చితికిపోతున్న కుటుంబాలకు రుణాలు ఇస్తూ వారికి అండగా నిలుస్తోంది. మహిళా గ్రూపులకు ఇచ్చే రుణాలతో ప్రస్తుతం ఎన్నో కుటుంబాలు చిరు వ్యాపారాలు ప్రారంభించాయి. దీని ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతున్నామని, గతంలో రుణాలు తీసుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ లింకేజీతో స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.



కిరాణా దుకాణం నడుపుతున్న కూరెల్ల గ్రామానికి చెందిన పద్మ



కుట్టు మిషన్‌తో ఉపాధి పొందుతున్న సముద్రాలకు చెందిన సుల్తానా

6 కోట్ల మైక్రో రుణాలు..

స్త్రీ నిధి ద్వారా 865 సంఘాలకు స్వయం ఉపాధి కింద రూ.6కోట్ల మైక్రో రుణాలను అందించారు. రుణాలు పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. బ్యాంకు, స్త్రీ నిధి రుణాలుగా విభజించి మహిళలకు అందిస్తున్నారు.

రుణాలతో స్వయం ఉపాధి..

రుణాలు తీసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు గొర్రెలు, గేదెలను కొనుగోలు చేసుకుంటున్నారు. మరి కొందరు ఎంపోరియం, పిండిగిర్ని, కిరాణం, టైలరింగ్‌లాంటివి ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు.

స్త్రీ నిధి నుంచి లభించే రుణాలు..

మొబైల్ ఐవీఆర్ఎస్ పద్ధతి ద్వారా వ్యాపారం, వ్యవసాయం, పిల్లల చదువు, ఇతర అవసరాలకు ఐదు వేల నుంచి రూ. 25 వేల వరకు అప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. జీవనోపాధి ప్రణాళిక కింద రూ. 25 వేల నుంచి 50 వేల వరకు మైక్రో రుణాలు కూడా తీసుకోవచ్చు.

మైక్రో ఫైనాన్స్ కింద రూ.50 వేలు తీసుకున్న మహిళ నెలకు 1530 చొప్పున 36 నెలలు కట్టాల్సి ఉంటుంది.

రుణాలు పొందేందుకు అర్హత..

మహిళా సంఘంలో సభ్యురాలై ఉండాలి. పొదుపు సంఘాలు సరిగా పని చేయాలి.

గ్రామ సంఘాలు, గ్రామైక్య సంఘాలు సక్రమంగా పని చేస్తూ నెలనెలా సమావేశం కావాలి. సంఘాలకు ఎటువంటి బ్యాంకు బకాయిలు ఉండకూడదు. ఉంటే రుణాలు ఇవ్వరు.

చిట్టి దేవేందర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి విజేందర్ డిమాండ్



చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మద్దూరు(హుస్నాబాద్): దళిత యువకులను కులం పేరుతో దూషించిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మద్దూర్‌లో చిట్టి దేవేందర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక మండలం ఎలికట్టెకి చెందిన సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులను దేవేందర్‌రెడ్డి అనుచరులు కులం పేరుతో దూషించి దాడి చేసి మూడు రోజులు గడుస్తున్నా అతడిని అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. అతడిపై కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటి శేఖర్, కొండూరి భూపతి, చెంచల అశోక్, నీరటి కిషోర్, కరుణాకర్, చిలుక యాదగిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ పోస్టర్ల ఆవిష్కరణ

మిరుదొడ్డి(దుబ్బాక): వరంగల్ డిక్లరేషన్‌ను పురస్కరించుకొని ఈ నెల 7న వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో తలపెట్టిన ర్యాలీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఎఫ్) నాయకులు సోమవారం కాసులాబాద్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. సభకు భారీగా రావాలని వారు కోరారు. కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లె చంద్రం, నాయకులు చంద్రమౌళి, వనం చంద్రయ్య, బాబు, శ్రీశైలం, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలో పూసల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ పూసల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తానని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన గొల్లకురుమ సంఘ భవన శంకుస్థాపనలో మాట్లాడడం అభినందనీయమన్నారు. సంచార జాతి అర్థికాభివృద్ధికి సీఎం కృషి చేస్తామనడంతో ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. సీఎం త్వరలో తమ కులస్తుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖమ్మం రమేశ్, చేను తిరుపతి, శ్రీనివాస్, ఆంజనేయులు, సుధాకర్, కుమార్, సతీశ్, లక్ష్మి, మీనాక్షి, విజయలక్ష్మి, సారవ్వ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి చెందుతారన్నారు. నిరుపేద రెడ్డి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రారెడ్డి, నీలం సురేందర్, రాష్ట్ర యూత్ అసోసియేట్ అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి, గవ్వ కిషన్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

అనువంశిక అర్చకుడి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

కొమురవెల్లి(సిద్దిపేట): శ్రీమల్లికార్జున స్వామి ఆలయ అనువంశిక అర్చకుడు పడిగన్నగారి కుమారయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి పలు పార్టీల ప్రముఖులు సంతాపం తెలిపి పరామర్శించారు. సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో కుమారయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం, ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము నర్సింగరావు, బందెల మహిపాల్‌రెడ్డి, కడెం నిర్మల, ఆత్కూరి కనకలక్ష్మి, సర్పంచ్‌లు వంగ రాణి, నరేందర్‌రెడ్డిలతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కొండ మధుసూదన్‌రెడ్డి, దాసరి కళావతి, వకుళాభరణం నర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, నక్క యాదవరెడ్డి, ముస్త్యాల యాదగిరితోపాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పరామర్శించారు.



కుమారయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాజలింగం

సీఎం కేసీఆర్‌ను కలిసిన నాగపురి



కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

చేర్యాల(సిద్దిపేట): టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిరణ్ విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కలిసిన చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్న సీఎం కేసీఆర్, అందుకు కృషి చేస్తున్న మంత్రి హరీష్‌రావులకు చేర్యాల ప్రాంత ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాల్సిందే

- టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రం
- గజ్వేల్‌లో 'అయుత ధర్మ దీక్ష' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



అయుత ధర్మ దీక్ష పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీటీఎఫ్ నేతలు

గజ్వేల్: ఉద్యోగ, ఉపాధ్యాయ భద్రతకు అవరోధంగా పరిణమించిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేయాల్సిందేనని టీటీఎఫ్(తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రం డిమాండ్ చేశారు. ఈ నెల 7న గజ్వేల్‌లో 'అయుత ధర్మ దీక్ష' పేరిట టీఎస్‌సీపీఎస్ఈయూ (తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్) ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమ వాల్‌పోస్టర్లను సోమవారం గజ్వేల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయుత ధర్మదీక్షకు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్మ దీక్షలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు రాజులు, దమ్మని మల్లేశం, అక్కారం సత్తయ్య, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
టైగర్ జిందాహై
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

ఫోన్ చేస్తే నిమిషాల్లో 'బ్లూకోట్స్' ప్రత్యక్షం



సదాశివపేట రూరల్(సంగారెడ్డి):గ్రామాల్లో ఎవరైనా తప్ప తాగి అల్లరి చేస్తున్నారా..? ఇరువర్గాల వారు కొట్లాడుకుంటూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నారా.. మహిళలను,యువతులను వెంబడించి వేధిస్తున్నారా..? అయితే వెంటనే మనం '100' నంబర్‌కు సమాచారం ఇస్తే పది నిమిషా ల్లో బ్లూకోట్స్ సిబ్బంది ప్రత్యక్షమై చర్యలు తీసుకుంటారు. నిరంతరం లచ్చయ్య, గౌస్ అనే ఇద్దరు కానిస్టేబుళ్లు బైకుపై తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. అలాగే శాంతి భద్రతలనూ పర్యవేక్షిస్తున్నారు.

న్యూస్ బాక్స్

విద్యార్థులకు ఫిజియోథెరపీ



సదాశివపేట రూరల్(సంగారెడ్డి):మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గల భవిత కేంద్రంలో మానసిక వికలాంగులు, బుద్ధిమాంధ్యం,ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సోమవారం ఫిజియోథెరపీ నిర్వహించారు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సోమవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఈఆర్పీ సుకన్య తెలిపారు.

సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కొండాపూర్(సంగారెడ్డి):సావిత్రిబాయి పూలే జయంతిని ఈ నెల 3న అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పెద్దపురం దుర్గయ్య, చవాన సుభాన్‌సింగ్‌లు కోరారు. సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జ్యోతిరావు బా పూలే సహధర్మచారిణిగా ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను నమ్మి సంఘ సంస్కరణలో భాగంగా ఆనాటి సాంఘీక దురాచారాలను ఎదురించి క్షుద్రులకు, అతికుద్రులకు చదువు చెప్పిన తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె అనేక పాఠశాలలను నెలకొల్పి స్త్రీలకు, వితంతువులకు చదువుచెప్పి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతి అని ఆధిపత్య కులాల అవమానాలను ఎదుర్కొని సాంఘీక కట్టుబాట్లను తెంచిన ధీరవనితా వ్యక్తిగత జీవితాన్ని కాదాన్ని సర్వన్ని త్యాగం చేసిన త్యాగశీలి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధకరమన్నారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా సహఅధ్యక్షులు రాజు, కోశాధికారి సురేష్‌బాబు తదితరులున్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు




నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే తదితరులు, కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

సదాశివపేట(సంగారెడ్డి): నూతన సంవత్సరం ప్రారంభం నుంచి డిసెంబర్ 31 వరకు నియోజకవర్గ ప్రజలందరు సోదర భావంతో సంతోషంగా జీవించాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాక్షించారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సోమవారం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చింతా ప్రబాకర్, పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ డైరక్టర్ అక్బర్‌హుస్సేన్‌తో నూతన సంవత్సర కేక్ కట్ చేయించారు, సంగారెడ్డి, కంది మండలాల పార్టీ నాయకులు అశోక్, చేర్యాల ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు మోహన్‌నాయక్ ఎమ్మెల్యే ప్రభాకర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతా గోపాల్, భిక్షపతి, ఆత్మ కమిటీచైర్మన్ సత్యనారాయణ, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు సాయికుమార్, పట్టణ నాయకులు పట్నం సుభాష్, ఎర్రోళ్ల చిన్న, ముబిన్, వీరేశం, ప్రశాష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి యువతీ యువకులు నూతన సంవత్సర కేక్‌లు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు, మహిళలు తమ ఇళ్లలో చిన్నారులతో కలిసి కేక్‌లు కట్‌చేసి వేడుకలు జరిపారు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ డానియేల్ రాజ్

సబ్ స్టేషన్ ప్రారంభమయ్యేనా?

హత్నూర(సంగారెడ్డి):మండలంలోని రెడ్డిఖానపూర్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ రెండేళ్లుగా అలంకారప్రాయంగా మిగిలింది.రైతులకు ప్రభుత్వం నిరంతరాయంగా ఇబ్బందులు లేకుండా విద్యుత్‌ను అందించాలన్న ముందు చూపుతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేశారు. అయినా సబ్ స్టేషన్ నేటికి ప్రారంభానికి నోచుకోలేదు. గ్రామశివారులో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మూడేళ్ల క్రితం ప్రభుత్వం రూ.2.75 లక్షలను మంజూరు చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేశారు. సబ్ స్టేషన్‌లో అవసరమున్న ట్రాన్స్‌ఫార్మర్ పరికరాలను అమర్చి రెండున్నర ఏళ్లు గడిచిపోయాయి. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నప్పటికి 11 కేవీ లైన్‌లను సబ్ స్టేషన్‌కు లింకు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రారంబోత్సవానికి అడ్డంకిగా మారిపోయింది. నూతన సంవత్సరం ప్రారంభం నుంచి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న లక్ష్యానికి ఈ ప్రాంత రైతులకు కొంత ఇబ్బందిగానే మారనుందని తెలుస్తోంది. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వెంటనే సబ్‌స్టేషన్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ రాములును సంప్రదించగా 11కేవీ ఫిటర్ వైర్లను స్టేషన్‌కు తీసుకెళ్లడంలో కొంత జాప్యం జరుగుతుందని వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



ప్రారంభోత్సవానికి నోచుకోని సబ్ స్టేషన్

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సదాశివపేట(సంగారెడ్డి): ఎస్టీయూ ఉపాధ్యాయ ఉద్యమాల్లో మొదటి నుంచి చాలా చురుకుగా పాల్గొన్నట్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఎసీయూ జిల్లా నూతన సంవత్సరం క్యాలెండర్,డైరీలను సోమవారం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బేర్‌అలి, ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రహమాన్, గోపాల్‌రావు, లక్ష్మణ్, ఎంకే. షాప్‌అలి, రమణ, ప్రశాష్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరశైవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



సంగారెడ్డి జోన్: వీరశైవులు ఆర్థిక , సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని వీర శైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు సిద్ధేశ్వర్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జిల్లా గౌరవ అధ్యక్షుడు జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు చూపిన మార్గంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. జిల్లా సంఘం తరపున జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని జగదీశ్వర్ అభిప్రాయపడ్డారు సమాజ అభివృద్ధికి తనవంతు సహయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామన్నారు.

ఇంటర్వ్యూ



అంశం: వార్డు అభివృద్ధి

జయరాములు గౌడ్
6వ వార్డు కౌన్సిలర్



సదాశివపేట(సంగారెడ్డి):

ప్రశ్న: కౌన్సిలర్ పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్ని అభివృద్ధి పనులు చేపట్టారు ?

జవాబు: వార్డు పరిధిలో తాను ఇప్పటి వరకు రూ.45 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టా. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి సహకారంతో ఈ అభివృద్ధి పనులు వార్డులో చేపట్టాను.

ప్రశ్న: వార్డులో చేసిన అభివృద్ధి పనులు ఏమిటి ?

జవాబు: వార్డు పరిధిలోని బుక్కకేరి, పిట్టల కేరీ, మటన్ మార్కెట్, రజక కేరీలు ఉన్నాయి, తాను ఇప్పటి వరకు సీసీ రోడ్లు, సీసీ డ్రైయిన్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశాం.

ప్రశ్న: ఏఏ నిధులు ఎన్ని మంజూరయ్యాయి?

జవాబు: మున్సిపల్ సాధారణ నిధుల నుంచి 5 లక్షలు, 14వ ఆర్థిక సంఘం నుంచి 28లక్షలు మంజూరు కావడం జరిగింది.

ప్రశ్న:మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన నిధుల్లో వార్డుకు ఎన్ని నిదులు కేటాయించారు ?

జవాబు: మొదటి విడత 12 లక్షల నిధులు కేటాయించారు.

ప్రశ్న: ఎలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నారు ?

జవాబు: మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన నిధులతో వార్డు పరిధిలో సీసీ డ్రైయిన్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: వార్డు పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై ప్రజలకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ?

జవాబు: ప్రజలు పరసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండ ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తున్నాం.

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these





3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4

3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4

(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S^+
∴ U is the daughter of Y ⇒
Y
S (+) —— U (–)
Y is the only child of D and D is married to X ⇒
D ⇔ X
/
Y
D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations
X ⇔ D —— P
(+) | (–) (?)
Y
(?)
S —— U
(+) (–)

5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.
P ⇔ —— R
– / + –
Q
⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.
S
/
⇔ T
+ –
U is the father of only R and V. Therefore V got married to P.
U
+
P ⇔ V R
+ –
Q
U doesn't have any sibling means U should get married to T.
S
U ⇔ T
+ –
P ⇔ V R
– + –
Q
–
R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2


9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.


కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరందాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.


ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి

రంగులు వేయండి






చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.






ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!

W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers



'కొత్త' సందడి





ఆలయంలో కొలువుదీరిన స్వామివారు, దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

వైకుంఠ పురానికి పోటెత్తిన భక్తజనం

సంగారెడ్డి జోన్: నూతన సంవత్సరం.. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు సెలవు కావడంతో సోమవారం సంగారెడ్డిలోని వైకుంఠ పురం ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రీమహాలక్ష్మి గోదాసమేత విరాట్ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి వచ్చే చిన్నారుల కోసం జాయింట్ వీల్స్, బైక్ రైడింగ్ తదితర వాటిని ఏర్పాటు చేయడంతో సందడి వాతావరణం నెలకొంది.

ఎస్పీ కార్యాలయంలో ..



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి జోన్: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. సబ్ డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు, ఐటీ కోర్ సిబ్బంది, డీసీఆర్‌బీ, స్పెషల్ బ్రాంచ్, ఏఆర్, పరిపాలన విభాగం అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్‌కుమార్, సీతారాం, నల్లమల్ల రవి, ఏఆర్ డీఎస్పీ సంజీవ్, సీఐలు రామకృష్ణారెడ్డి, నరేందర్, సంజయ్‌కుమార్, సురేందర్‌రెడ్డి, నాగరాజు, ఆర్‌ఐ హరిలాల్, డానియల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో కిక్కిరిసిన భక్తులు



దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు భారీగా తరలివచ్చారు. శివుడికి ప్రీతిపాత్రమైన సోమవారం, నూతన సంవత్సరం ఒకేసారి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. కోడేలకు పూజలు చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తమ మొక్కుల ప్రకారం గుండం పూజ, అన్న పూజ, రుద్రాభిషేకం, కంట్లం పూజ, గండ జ్యోతి తదితర పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆలయం ప్రాంగణంలో వెలసిన కాశీబాబా మఠం, బసవణ్ణ మందిరం, పంచాయతుల మందిరం, బలబీముని ఆలయాల్లో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయం తరఫున, ఆర్యవైశ్య, లింగాయత్ సత్రాల ద్వారా అన్నదానం చేశారు. జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. మరోవైపు పోట్‌పల్లి సిద్ధేశ్వర స్వామి ఆలయం, మల్లయ్యగిరి బసవలింగ మహారాజ్ ఆశ్రమం, బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం, ఈదులపల్లి రేవణ సిద్ధేశ్వరాలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

బాలసదనం చిన్నారుల మధ్య కలెక్టర్..

సంగారెడ్డి టౌన్: జిల్లా అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ ఆకాంక్షించారు. సంగారెడ్డిలోని బాలసదనంలో జిల్లా తహసీల్దార్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రెండు గీజర్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ నిధులతో నారాయణఖేడ్‌లో ఉన్న బాల సదనానికి గీజర్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి మోతి, ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, బాలల సంరక్షణాధికారి రత్నం, కలెక్టరేట్ ఏఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్లు విజయ్‌కుమార్, గోవర్ధన్, శ్రీశైలం, శివకుమార్, బాల సదనం సిబ్బంది నాగమణి, లలిత, శిశు గృహసిబ్బంది నవనీత, శారద తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా టీఎన్‌జీవో నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

సింగూరుకు పర్యాటక కళ



ప్రాజెక్టును చూసేందుకు వచ్చిన పర్యాటకులు



ప్రాజెక్టు వద్ద సెల్ఫీ దిగుతున్న యువకులు

పుల్‌కల్(అందోల్): కొత్త సంవత్సరంతో పాటు సెలవులు కలిసి రావడంతో సింగూర్ ప్రాజెక్టును చూసేందుకు సోమవారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. ప్రాజెక్టు వద్దనే వంటా వార్పు చేసుకొని నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య జరపుకొన్నారు. పెద్ద సంఖ్యలో పర్యాటకులు రావడంతో వాహనాలను పార్కింగ్ చేసేందుకు సైతం స్థలం లేకపోయింది. దీంతో ప్రాజెక్టు దిగువన ఉన్న పార్కు స్థలంలోనే వాహనాలను నిలిపిఉంచారు. ప్రాజెక్టు పరిసరాల్లో కలియతిరుగుతూ సాయంత్రం దాకా సరదాగా గడిపారు.

మోతీమాత జాతర షురూ

- తరలివచ్చిన గిరిజనం
- అమ్మవారికి భక్ష్యాలు సమర్పణ
- ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యాలు
- సందడిగా మారిన ఉప్పర్‌పల్లి తండా

జహీరాబాద్: మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండాలో వెలసిన మోతీమాత జాతర సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మొదటి రోజు పరిసర తండాలకు చెందిన గిరిజన మహిళలు భక్ష్యాలను తెచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఉప్పర్‌పల్లి, చున్నంబట్టి, విఠునాయక్, సంగాపూర్, సజ్జారావుపేట తండాలకు చెందిన మహిళలు ఊరేగింపుగా తరలివచ్చారు. అమ్మవారిని, ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన యజ్ఞగుండాన్ని దర్శించుకున్నారు. పలు గిరిజన సంఘాల నేతలు సైతం జాతరకు తరలివచ్చారు. గిరిజనంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు కిషన్‌పవార్, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జాతరలో గిరిజన మహిళల సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



నైవేద్యాలతో తరలివస్తున్న గిరిజన మహిళలు

నేడు భారీగా తరలిరానున్న భక్తులు

ప్రధాన జాతర మంగళవారం జరగనున్నందున మోతీమాతను దర్శించుకునేందుకు వేలాదిమంది గిరిజనులు తరలి రానున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తారు. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా డీఎస్పీ నల్లమల రవి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. జాతర ప్రాంతంలో పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. వాహనాలు ఆలయ ప్రాంగణం వరకు రాకుండా బైపాస్ రహదారిని ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది.



యజ్ఞగుండాన్ని దర్శించుకుంటున్న భక్తులు

కుంగుఫూ, కరాటే పోటీల్లో సత్తా

కొండాపూర్ (సంగారెడ్డి): బీహెచ్‌ఈఎల్‌లోని బీరంగూడలో గతనెల 30న నిర్వహించిన రాష్ట్ర కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో సంగారెడ్డి పట్టణానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. బ్లాక్ బెల్టు విభాగంలో ఎం.డి. అజిమొద్దీన్ బంగారు పతకం, కలర్‌బెల్టు అండర్–12 బాలుర విభాగంలో శ్యామ్, శివకుమార్ బంగారు పతకం, అండర్–18 బాలుర విభాగంలో సాయికుమార్ సిల్వర్, సాయికిరణ్ గోల్డ్, ఎంపీ అస్గర్ సిల్వర్ మెడల్, అండర్–21 విభాగంలో ఉమర్, హరీష్ బంగారు పతకాలు, ఇలియాజ్ వెండి పతకం సాధించారు. అండర్–12 బాలికల విభాగంలో భూఫ్రానాజ్ బంగారు పతకం, లక్ష్మి సిల్వర్ మెడల్, అండర్–18 బాలికల విభాగంలో షాగతానాజ్ బంగారు పతకాలు సాధించినట్లు గ్రాండ్ మాస్టర్ సాజిద్ తెలిపారు. ఓవరాల్ గ్రాండ్ చాంపియన్‌షిప్‌లను సంగారెడ్డి జిల్లా కైవసం చేసుకుందన్నారు. క్రీడాకారులను అభినందించిన వారిలో అశోక్, అజీమొద్దీన్, సద్దాం, అంజలి, షఫీ, కృష్ణ, శ్రీను, అజిస్ ఉన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న గ్రాండ్ మాస్టర్ సాజిద్





న్యాల్‌కల్(జహీరాబాద్): ముంగి నుంచి జహీరాబాద్ వెళ్లే అల్లాదుర్గం–మెటల్‌కుంట రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు ఏపుగా పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు వచ్చే క్రమంలో ప్రయాణికులు, వాహన చోదకులకు ముళ్ల పొదలు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

ఈ రోడ్డుకు మోక్షమెన్నడో..?



వెంకటాపూర్ గ్రామ శివారులో ఫార్మేషన్‌కు నోచుకోని రోడ్డు



కంకర తేలిన రోడ్డు

- కవేలి– వెంకటాపూర్ రోడ్డు అధ్వానం
- ఎనిమిదేళ్లుగా పూర్తికాని వైనం
- ఇబ్బందుల్లో ప్రజలు

రోడ్లు అభివృద్ధికి సూచికలు. రహదారులు సక్రమంగా ఉంటేనే మెరుగైన రవాణా సౌకర్యంతో రాకపోకలు పెరిగి అభివృద్ధి సాధ్యపడుతుంది. కోహీర్ మండలంలో అంతర్గత రోడ్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో సరైన రోడ్లు లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కోహీర్(జహీరాబాద్): మండలంలోని కవేలి– వెంకటాపూర్ రోడ్డు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ఈ రెండు గ్రామాల మధ్య కేవలం 2.5 కిలో మీటర్ల దూరం మాత్రమే ఉంది. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తయినా ఇంత వరకు రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో వెంకటాపూర్ నుంచి మండల కేంద్రానికి నేరుగా రోడ్డు సౌకర్యం లేకుండా పోయింది. కోహీర్ వెళ్లడానికి వెంకటాపూర్ గ్రామ ప్రజలు అదనంగా 4.5 కిలోమీటర్లు ప్రయాణించాల్సివస్తోంది. ప్రస్తుతం వెంకటాపూర్ గ్రామ ప్రజలు గుండం, కవేలి క్రాస్‌రోడ్డు మీదుగా 8 కిలోమీటర్లు ప్రయాణం చేసి కోహీర్ చేరుకొంటున్నారు. కవేలితో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి గ్లోబల్‌గ్రీన్ కర్మాగారం వెళ్లే కార్మికులకు సైతం అదనపు ప్రయాణం తప్పడంలేదు. ముఖ్యంగా ఆయా గ్రామాల రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఇళ్లకు, మార్కెట్‌కు చేరవేయడానికి ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. విద్యార్థులు 2.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న కవేలి ఉన్నత పాఠశాలను వదిలి 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న దిగ్వాల్ పాఠశాలకు వెళ్లాల్సివస్తోంది. కవేలి– వెంకటాపూర్ రోడ్డు చాలాకాలంగా నిర్లక్ష్యానికి గురైంది. 2009 సంవత్సరం రోడ్డు ఫార్మేషన్ పనులు చేపట్టారు. కవేలి గ్రామం వైపు నుంచి 1.5 కిలోమీటర్ల దూరం ఫార్మేషన్ చేసి కంకర రోడ్డు నిర్మించారు. కవేలి వైపు నుంచి ఒక కిలోమీరు దూరం ఫార్మేషన్ చేసి కంకర రోడ్డు నిర్మించిన తరువాత మధ్యలో అర కిలోమీటరు ఫార్మేషన్‌తో పాటు కంకర రోడ్డు నిర్మించలేదు. తరువాత మరో అరకిలోమీటర్ ఫార్మేషన్, కంకర రోడ్డు నిర్మించారు. చివరికి వెంకటాపూర్ శివారులో అరకిలోమీటరు ఫార్మేషన్ చేయకుండానే వదిలేశారు. రోడ్డుకు మూడు చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా కేవలం ఒకచోట మాత్రమే కల్వర్టు నిర్మించారు. కవేలి గ్రామ సమీపంలోని కాల్వపై, జాజరివాగుపై కల్వర్టులు నిర్మించాల్సిఉంది. తొమ్మిదేళ్ల క్రితం వేసిన కంకరరోడ్డు సైతం శిథిలమై కంకరతేలి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. రహదారి నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్డు పొడుగునా ముళ్లపొదలు కమ్మేసి ప్రయాణానికి ఇబ్బంది కలుగుతోంది. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణం ఇబ్బందికరంగా ఉంటోంది. రోడ్డు ఫార్మేషన్‌చేసి, కంకరతో రీమెటలింగ్ చేసి బీటీ రోడ్డు నిర్మించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.


రోడ్డు నిర్మించక ఇబ్బందులు



కవేలి–వెంకటాపూర్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం పూర్తి కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. మధ్యలో కల్వర్టు నిర్మించకపోవడంతో వ్యవసాయ ఉత్పత్తులను ఇంటికి తేవడానికి కష్టమవుతోంది. వెంకటాపూర్ మీదుగా 8 కిలోమీటర్లు ప్రయాణించాల్సివస్తోంది.

– పర్తుగారి అనంత్‌రామ్, రైతు కవేలి

నిర్మాణంలో తీవ్ర జాప్యం



కవేలి– వెంకటాపూర్ రోడ్డు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. వెంకటాపూర్ గ్రామ శివారులో అర కిలోమీటరు రోడ్డు నిర్మించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవల్సివస్తోంది. చెరుకు ఫ్యాక్టరీకి తరలించడానికి రైతులు సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు చేసుకోవాల్సివస్తోంది.

– బాపూజీ. రైతు, వెంకటాపూర్

న్యూస్ బాక్స్

ఎల్లమ్మ ఆలయం వద్ద పడిపూజ



అయ్యప్ప పడిపూజలో భక్తులు

కోహీర్(జహీరాబాద్): మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన మంటపంపై గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి చిత్రపటాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన సంకీర్తనలు ఆలపించి మెట్టుపూజ చేశారు. 41 రోజులు అయ్యప్ప దీక్షలను విజయవంతంగా పూర్తిచేసిన స్వాములు ఇరుముడులు ధరించి శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలు నర్సింహారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగంలోని విజ్ఞాన్ జ్యోతి పాఠశాలలో నేడు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వేరోస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు రత్నం ఓ ప్రకటనలో తెలిపారు. భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరొందిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పూలే జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలను నిర్వహిస్తామన్నారు. అదే విధంగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

నిరంతర విద్యుత్తు సరఫరా పై నాయకుల హర్షం

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): నేటి నుంచి వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందిస్తున్న సందర్భంగా టీఆర్‌ఎస్ ఝరాసంగం మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, ఝరాసంగం సొసైటీ చైర్మన్ ఎం.సంగారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్త రాష్ట్రం ఏర్పడి మూడున్నరేళ్లలో రైతులకు ఉచితంగా నిరంతంరంగా నాణ్యమైన విద్యుత్తు అందజేయడం దేశ చరిత్రలో మొట్ట మొదటి రాష్ట్రం మనదేనన్నారు. వీరితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

హామీలను నిలుపుకోలేని ప్రభుత్వం

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరోత్తం



సమావేశంలో మాట్లాడుతున్న నరోత్తం

జహీరాబాద్: ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కావడం లేదని నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి వై.నరోత్తం విమర్శించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు కాక పోగా అవినీతి మాత్రం పెరిగిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు చెల్లించకపోవడంతో సుమారు రూ. 9వేల కోట్ల నిధులకు సంబంధించిన పథకాలు వెనకకు వెళ్లిపోయాయన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో ఉన్న నారింజ ప్రాజెక్టును మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు ఎల్‌అండ్‌టీ సంస్థ పలు గ్రామాల నుంచి మట్టి సేకరించిందని, ఇందుకు సంబంధించిన వాల్టా రుసుము కింద రూ.19కోట్లు ప్రభుత్వానికి చెల్లించిందన్నారు. అయినా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయడం లేదన్నారు. దీంతో సర్పంచులు అభివృద్ధి పనులు చేయలేక పోతున్నారన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నర్సింహులుగౌడ్, డి.క్రిష్ణయ్య, మసూద్ హుసేన్, మోహన్‌రెడ్డి, మాణయ్య, శివన్న, మల్లయ్యస్వామి, వీర్‌శెట్టి, మచ్చేందర్, ఉల్లాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

హైమాస్ట్ లైట్ బాగు చేయాలి



న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ముంగి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన హైమాస్టు లైట్లు వెలగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. చౌరస్తా వద్ద ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హైమాస్టు లైట్లు పాడైపోయి ఏళ్లు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ముంగి ప్రధాన చౌరస్తా కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. హైమాస్టు లైట్లు పాడైపోవడం వల్ల చీకట్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని పాడయిన లైట్లను బాగు చేయించాలి.

– రవి, ముంగి



వెండితెర



హలో: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: మహేశ్వరీ
(11.30, 2.30, 6.30; 9.30)
టైగర్ జిందాబాద్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
ఇది నీ నా మన ప్రేమకథ:
అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

ఆకర్షణగా గాలిమరలు



న్యాల్‌కల్(జహీరాబాద్):మండల పరిధిలోని రుక్మాపూర్ తండా సమీపంలో ఏర్పాటు చేసిన పవన విద్యుత్‌కు సంబంధించిన గాలి మరలు అటుగా వెళ్తున్న ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పవన విద్యుత్ కోసం ఏర్పాటు చేసిన గాలి మరలు చాలా పెద్దవిగా ఉండడంతో వాటిపై అవగాహన లేని గ్రామస్తులు ఇంత పెద్ద ఫ్యాన్‌లు ఇక్కడ ఎందుకోసం ఏర్పాటు చేశారో అని చర్చించుకుంటూ వెళ్లడం కనిపించింది. కరెంటు ఉత్పత్తి కోసం వాటిని ఏర్పాటు చేశారని చెప్పడంతో ఆశ్చర్యంగా వాటిని చూసుకుంటూ వెళుతున్నారు.

Zone Guide

నేడు జహీరాబాద్‌కు ఎమ్మెల్యే గీతారెడ్డి రాక

జహీరాబాద్: ఎమ్మెల్యే గీతారెడ్డి ఈనెల 2న జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మొగుడంపల్లి మండలంలోని మోతీమాత జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు జహీరాబాద్‌లో మిషన్ భగీరథ పనులను ప్రారంభిస్తారన్నారు. రాత్రి 7.30 గంటలకు కోహీర్ మండలం మనియార్‌పల్లి గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

రజక సంఘం సమావేశం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రామలింగేశ్వర ఆలయం ఆవరణలో మంగళవారం రజక సంఘం సమావేశం నిర్వహించనున్నట్టు ఆ సంఘం నాయకుడు రమేష్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని రజకులందరూ హాజరు కావాలని ఆయన కోరారు. రజకుల సమస్యలపై చర్చించనున్నట్టు తెలిపారు.

104 వైద్య సేవలు

జహీరాబాద్: న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్, న్యాల్‌కల్ పీహెచ్‌సీల పరిధిలో మంగళవారం 104 వాహనం ఉచిత వైద్య సేవలను అందించనుంది. ఒకటో వాహనం మెటల్‌కుంట, బసంత్‌పూర్ గ్రామాల్లో పర్యటిస్తుంది. రెండో వాహనం చాల్కి, ముర్తుజాపూర్, కాకిజనవాడ గ్రామాల్లో పర్యటించి వైద్యం అందిస్తుంది. ఉచితంగా మందులను పంపిణీ చేయనుంది.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

జహీరాబాద్ టౌన్: పట్టణ సమీపంలోని రాధేకృష్ణ గోశాలలో మంగళవారం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో సామూహిక వ్రతకథ, పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పూజ, వ్రతకథ ప్రారంభమవుతుందన్నారు. భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతకథలో పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సీఐ రాజశేఖర్‌కు సన్మానం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ ఎస్ఐ రాజశేఖర్‌కు సీఐగా పదోన్నతి లభించడంతో బీసీ సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. రాజశేఖర్‌కు సీఐగా పదోన్నతి లభించి గ్రేటర్ హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఈ మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయనకు శాలువా, పూల మాలలతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను పొందాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో గొల్లకురుమ యాదవ సంఘం నాయకులు నారాయణ, రాజరమేష్, ఎంపీటీసీ తాజుద్దీన్, కొండపురం నర్సింలు, బీజేపీ నాయకులు విశ్వనాథ్ యాదవ్, అశోక్ ఉన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

కోహీర్(జహీరాబాద్):

మండలంలో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఈఓపీఆర్‌డీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 2 తేదీ మంగళవారం మండలంలోని బడంపేట, బిలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. 3న పర్సపల్లి, పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి, సజ్జాపూర్, మద్రి గ్రామాల్లో సభలు ఉంటాయన్నారు. 4న గురుజువాడ, గొడిగార్‌పల్లి, మనియార్‌పల్లి, చింతల్‌ఘాట్ గ్రామాల్లో, 5న కోహీర్, పీచేర్యాగడి, దిగ్వాల్, కవేలి, రాజనెల్లి గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయన్నారు. 6వ తేదీన ఖానాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో సభలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామసభల్లో పారిశుద్ధ్యం, హరితహారం, వైద్య ఆరోగ్యం, మరుగుదొడ్ల నిర్మాణం మొదలగు అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొత్త ఏడాదికి ఘన స్వాగతం

- వాడవాడలా వేడుకలు
- కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్న ఎమ్మెల్సీ



నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్సీ తదితరులు



ఝరాసంగంలో యువకుల సందడి



హద్నూర్‌లో సంబరాలు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువకులు ఆట పాటలతో ఉత్సహంగా.. ఉల్లాసంగా వేడుకలను చేసుకున్నారు. తమకు ఇష్టమైన రీతిలో కేక్‌లను కొనుగోలు చేసి రాత్రి 12 గంటలకు కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఎస్ఎంఎస్ ద్వారా కూడా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌ల కొనుగోలు కోసం యువత ఆసక్తి చూపడంతో బెకరీల వద్ద సందడి నెలకొంది. నిర్వాహకులు టెంట్లు వేసి డీజే సిస్టంలు ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. కూల్‌డ్రింక్స్‌ల గిరాకీ కూడా అధికంగా కనిపించింది. మహీంద్ర నగర్‌లో నూతన సంవత్సరం వేడుకలు కన్నుల పండువలా జరిగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టేజీపై హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారులు ఆడిపాడారు. కాలనీ చిన్నారులు, యువకులు డ్యాన్స్ చేశారు. మహీంద్ర అండ్ మహీంద్ర కర్మాగారం అధికారులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ నివాసగృహంలో కూడా నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు.ఈ మేరకు ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి మాణిక్‌రావు, ఎంపీపీ చిరంజీవి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, మురళీకృష్ణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అజమత్ పాషా, కౌన్సిలర్లు రాములు నేత, మోతీరాం, అబ్దుల్లా, యూనూస్, నాయకులు విజయ్‌కుమార్, వైజ్యనాథ్, బాబీ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇన్‌చార్జీ నరోత్తం కేక్ కట్ చేసి నూతన సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణయ్య, మసూద్ హుసేన్, మోహన్‌రెడ్డి, మాణయ్య, వీర్‌శెట్టి, మల్లయ్యస్వామి, శ్రీకాంత్, భానుచందర్, షరీఫ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12గంటల నుంచి నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయి. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో బాణసంచాలు పేలుస్తూ, కేక్‌లు కట్ చేస్తూ, డ్యాన్స్‌లు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. తెల్లవారు జాము వరకు నూతన వేడుకలను జరుపుకున్నారు. గ్రామాల్లోని మహిళలు ఉదయాన్నే తమ ఇళ్ల ముందు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగురంగుల ముగ్గులు వేశారు.

ఝరాసంగంరూరల్(జహీరాబాద్): మండల ంలోనివివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను యువకులు, చిన్నారి బాలబాలికలు, పెద్దలు, ఆయా సంఘాల సభ్యులు, మహిళలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. యువకులు అర్ధరాత్రి న్యూ ఇయర్ కేకున్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకొని కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్):మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31న అర్ధరాత్రి నుంచి చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ కేక్‌లను కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యంగా యువకులు సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకొని వేడులను జరుపుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం పలు దేవాలయాలు భక్తులతో సందడిగా మారాయి.

ఇంటర్వ్యూ



రాజు
అంశం: బ్యాంక్ సేవలు
మేనేజర్, డీసీసీబీ

జహీరాబాద్ టౌన్:

సాక్షి: రైతులకు బ్యాంక్ ద్వారా ఎలాంటి సేవలను అందిస్తున్నారు?

మేనేజర్: రైతులకు అన్ని రకాల పంట రుణాలు, వాహనాల రుణాలను అందజేస్తున్నాం. బంగారంపైనా రుణసదుపాయం కల్పిస్తున్నాం.

సాక్షి: వ్యాపారులకు రుణాలను మంజూరు చేస్తున్నారా?

మేనేజర్: చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి రూ. 2 లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నాం. ఇప్పటి వరకు మా పరిధిలోనిఅన్ని గ్రామాల్లో వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం.

సాక్షి: ఎస్ఎస్‌జీ గ్రూపులకు కూడా రుణాలను ఇస్తున్నారా?

మేనేజర్: వారికీ రుణాలను మంజూరు చేస్తున్నాం. ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

సాక్షి: ఇంకా ఎలాంటి సేవలను అందిస్తున్నారు?

మేనేజర్: బ్యాంక్‌లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ డెబిట్ కార్డును పంపిణీ చేస్తున్నాం. రైతులకు క్రెడిట్ కార్డులను ఇస్తున్నాం.

సాక్షి: రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో పూర్తిగా వేశారా?

మేనేజర్: ప్రభుత్వం విడుదల చేసిన నాలుగు విడుతల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో వేశాం.

సాక్షి: విద్యార్థులకు మీ బ్యాంకులో ఖాతాలు ఇస్తున్నారా?

మేనేజర్: వచ్చిన ప్రతీ విద్యార్థికి ఖాతాలను ఇస్తున్నాం.

సాక్షి: డీసీసీబీ బ్యాంక్‌లో లాకర్ సౌకర్యం ఉందా? ఉంటే ఎంత మొత్తం డబ్బులను చార్జీ చేస్తారు?

మేనేజర్: బ్యాంక్‌లో లాకర్ సౌకర్యం ఉంది. రూ. 10 వేలు బ్యాంక్‌లో డిపాజిట్ చేసిన వారికి లాకర్ సౌకర్యం కల్పిస్తాం.





వట్‌పల్లి(అందోల్): ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్న క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా కావడమే కాకుండా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించడం కోసం లక్షల రూపాయలు ఖర్చుచేసి మండల పరిధిలోని దేవునూర్ గ్రామంలో భవనాన్ని నిర్మించారు. కాని భవనాన్ని ప్రారంభించడం మరిచారు. అధికారులు స్పందించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

ఈ రోడ్డు.. నరకప్రాయం



మట్టి రోడ్డును తలపిస్తున్న కర్చల్-మామిడిపల్లి రోడ్డు

మామిడిపల్లి సమీపంలో ఏర్పడిన గుంతలు

- కంకర తేలిన సింగితం– మామిడిపల్లి రోడ్డు
- ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని సింగితం నుంచి మామిడిపల్లి గ్రామానికి వేళ్లే రోడ్డు మార్గం అధ్వానంగా మారింది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు గత ఐదేళ్లుగా నరకాన్ని తలపిస్తోంది. రోడ్డంతా కంకరమయమై మట్టిరోడ్డును తలపిస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సింగీతం నుంచి మామిడిపల్లి గ్రామానికి సుమారు 12 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ ప్రయాణానికి గంట సమయం పడుతోందని వాహనదారులు చెబుతున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం, రోడ్డంతా కంకరమయంగా మారడం, పలు ప్రాంతాల్లో దుమ్మురేగుతుండటం తదితర కారణాలతో అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. సింగీతం–మామిడిపల్లి గ్రామాల మధ్య రాయిపల్లి, నాగన్‌పల్లి, కర్చల్, ఇందూర్, మోరట్గా తదితర గ్రామాలున్నాయి. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం మండల కేంద్రానికి, జహీరాబాద్ తదితర పట్టణాలకు ప్రయాణాలు సాగిస్తుంటారు. గత ఐదేళ్లుగా కంకర రోడ్డుపై అవస్థలు పడుతున్నా పాలకులు రోడ్డు మరమ్మతులపై దృష్టి సారించడంలేదని విమర్శిస్తున్నారు. రోడ్డుపై బీటీ మొత్తం ధ్వంసం కావడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులను నిలిపివేస్తామని చెబుతున్నట్లు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు చెప్పారు. అదే విధంగా ప్రైవేటు వాహనదారులు సైతం చార్జీలు ఎక్కువగా వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.

నెరవేరని హామీలు..

గ్రామాలకు తారు రోడ్లు వేయించాలని ఎన్నోసార్లు ఆయా గ్రామాల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తమ అవస్థలు తీర్చడానికి కృషి చేయాలని విన్నవిస్తున్నారు.



ప్రతిపాదనలు పంపించాం

సింగీతం నుంచి మామిడిపల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా పాడైంది. సుమారు 12 కిలో మీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు మరమ్మతు కోసం రూ. 2.20 కోట్ల నిధులు కేటాయించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. మంజూరు కాగానే పనులు ప్రారంభించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చుతాం. –శశికుమార్, పీఆర్‌ఏఈ, రాయికోడ్

మట్టి రోడ్డును తలపిస్తోంది



సింగితం నుంచి మామిడిపల్లి వరకు గతంలో ఉన్న తారు రోడ్డు ప్రస్తుతం మట్టి రోడ్డును తలపిస్తోంది. రోడ్డుపై దుమ్ము లేస్తుండటంతో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డుపై అడుగుకో గుంత ఏర్పడి అధ్వానంగా మారింది. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– యాదయ్య, ఇందూర్

ఉపేక్షిస్తే ఆర్టీసీ బస్సు నిలిపేస్తారేమో..




గత కొన్నేళ్లుగా రోడ్డు మరమ్మతు చేయాలని కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. రోడ్డు కంకరమయంగా మారిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సు నిలిపివేసే ప్రమాదం ఉంది. పాలకులు స్పందించి ప్రయాణ కష్టాలు తీర్చేలా కృషి చేయాలి. రెండేళ్లుగా ప్రతిపాదనలు పంపుతున్నామని చెబుతునే ఉన్నారు. మరమ్మతుకు మాత్రం నోచుకోలేదు.

– నర్సింలు, ఇందూర్

న్యూస్ బాక్స్

ఎల్లలింగ ఆశ్రమంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు



సిద్ధలింగ మహారాజ్

మునిపల్లి(అందోల్): ఎల్లలింగ ఆశ్రమంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎల్లలింగ ఆశ్రమ నిర్వాహకులు సిద్ధలింగ మహారాజ్ సోమవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఆశ్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల భక్తులు హాజరు కావాలని కోరారు.

రైతులు టార్పాలిన్లను తీసుకువెళ్లాలి

రాయికోడ్(అందోల్): ఇటీవల మండలానికి 500 టార్పాలిన్లు సరఫరా కాగా 150 టార్పాలిన్లను రైతులకు పంపిణీ చేశామని వ్యవసాయ విస్తీర్ణ అధికారి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా 350 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 50 శాతం సబ్సిడీపై అందజేసే టార్పాలిన్లను ఆసక్తి ఉన్న రైతులు తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు. పంటరాశులు చేసే సమయంలో టార్పాలిన్లు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. మండల కేంద్రం రాయికోడ్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని పొందడానికి రూ.1250లు చెల్లించిన డీడీ, భూ పట్టాపాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను రైతులు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

దేవతామూర్తుల విగ్రహాలకు పూజలు



విఠలేశ్వర రుక్మాబాయి విగ్రహాలకు పూజలు

మునిపల్లి(అందోల్): అంతారం జీవన్ముక్త మహారాజ్ దేవతామూర్తులకు ఆయా గ్రామాల భక్తులు నూతన సంవత్సరంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం విఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తులతో పాటు జీవన్ముక్త మహారాజ్‌కు భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జోగిపేటలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



ఓ ఇంటి ముందు వేసిన న్యూఇయర్ ముగ్గు

జోగిపేట(అందోల్): జోగిపేట పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.సోమవారం ఉదయం నుంచే ఆలయాలకు వెళ్లి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని వందల సంఖ్యలో కేక్‌లు అమ్ముడయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇళ్లు, స్వచ్ఛంద సంస్థల్లో కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాత్రి 12 గంటల లోపే మద్యం దుకాణాలు మూసి వేయాలని, సంబరాలను కూడా అర్ధరాత్రిలోపే ముగించాలని పోలీసులు ఆదేశించడంతో చాలామంది 12 గంటల వరకు సంబరాలను ముగించారు. యువకులు బైక్‌లపై తిరుగుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు కదిలారు. కొందరు సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకొని డ్యాన్సులు చేశారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఈ సంబరాల్లో పాల్గొన్నారు. జోగిపేట సీఐ వెంకటయ్య, ఎస్‌ఐ పరమేశ్వర్, ఎస్‌ఐ2 రమణలతో పాటు సిబ్బంది పోలీస్‌స్టేషన్ ముందు తనిఖీలు నిర్వహించారు. సంబరాలు ప్రశాంతంగా ముగిశాయి. ఎమ్మెల్యే బాబూమోహన్ రాత్రి చర్చిలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. మాజీ డిప్యూటీ సీఎం సీ.దామోదర్ రాజనర్సింహ లోటస్‌పాండ్‌లోని తన స్వగృహంలో కుటుంబ సభ్యులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.

లోకల్ వాయిస్

రుణమాఫీ డబ్బులు ఏవీ?



మునిపల్లి(అందోల్): రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ డబ్బులను మంజూరు చేయాలి. నాల్గో విడత రుణమాఫీ డబ్బులను రైతులకు మంజూరు చేయడానికి బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల రైతులు అందోళన చెందుతున్నారు. రెండు రోజుల్లో రుణమాఫీ చేయాల్సి ఉండగా నెలల తరబడి బ్యాంకుల చుట్టూ రైతులను తిప్పడం ఎంత వరకు సమంజసమో అధికారులు అలోచించాలి.ఆయా బ్యాంకుల అధికారులు ఇప్పటికైనా రైతులకు రుణమాఫీ డబ్బులను వెంటనే మంజూరు చేయాలి.

– శ్రీశైలంగౌడ్ , తాటిపల్లి



వెండితెర



ఎంసీఏ
వెంకటేశ్వర 70 ఎంఎం
11.15, 2.15, 6.15, 9.15

ఆలయాల్లో పూజలు



వేంకటేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

పుల్‌కల్(అందోల్): కొత్త సంవత్సరంలో అన్ని శుభాలే కలగాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని వివిధ అలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చౌటకూర్‌లో గల కాశీ విశ్వేశ్వర అలయంలో ఉదయం నుంచే పూజలు చేశారు. వెండికోల్‌లో గల వెంకటేశ్వర అలయంలో సైతం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే సింగూర్‌లో గల వెంకటేశ్వర అలయంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొత్త సంవత్సరం సందర్భంగా దేవాలయాలతో పాటు చర్చిలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

గ్రీటింగ్స్ కనుమరుగు..

వట్‌పల్లి(అందోల్): నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు, పుట్టిన రోజు శుభాకాంక్షలు ఇవన్ని ప్రేమను వ్యక్తం చేసే సందర్భాలు. ఇలా సందర్భం ఏదైనా అభిరుచికి తగినట్లుగా ఒక గ్రీటింగ్ కార్డును గోనుగోలు చేసి మనలో భావాలను దానిలో రాసి మనం ఇవ్వాలన్న వ్యక్తికి జాగ్రత్తగా అందజేయడమో లేదా పోస్టు ద్వారా పంపడమో చేస్తాం. ఇదంతా గతం... అయితే ప్రస్తుత ఆధునికయుగంలో సమాచారం విప్లవం సమాజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. టెలిఫోన్లు వచ్చిన తొలినాళ్లలో సంక్షిప్త సందేశాలు (ఎస్‌ఎంఎస్)ఆ భాగాన్ని భర్తీ చేశాయి. తర్వాత వచ్చిన కాలంలో ఈ మేయిల్స్ ద్వారా గ్రీటింగ్ పంపేవారు. త్రీజీ, ఫోర్‌జీ విప్లవంలో స్మార్ట్ ఫోన్ల రాకతో ఉచిత అప్లికేషన్లు, యాప్‌లు, వాట్సాప్, టెలిగ్రాంల ద్వారా సందేశాలు, గ్రీటింగ్‌లు పంపిస్తున్నాము. కాలక్రమేనా గ్రీటింగ్ కార్డులు ఆదరణ కోల్పోయాయి. గతంలో ఏ విషయమైనా గ్రీటింగ్‌ల ద్వారా మన భావాలను వ్యక్తం చేసేవాళ్లం. ప్రస్తుతం 24 గంటలు వాట్సాప్, ఫేస్‌బుక్‌ల ద్వారా సమాచారం పంపుతున్నాం. గ్రీటింగ్స్‌పై ఆసక్తి చూపకపోవడంతో విక్రయించడానికి వ్యాపారులు ముందుకు రావడం లేదు. భవిష్యత్తులో గ్రీటింగ్ కార్డుల ఉనికే ప్రశ్నార్థకం కావచ్చని పలువురు అంటున్నారు.

ఆకట్టుకున్న ఫుడ్‌ఫెస్టివల్



జోగిపేట(అందోల్): జోగిపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించారు. విద్యార్థులు తమ ఇంటి నుంచి వివిధ రకాల వంటకాలను తీసుకువచ్చి ప్రదర్శనకు పెట్టారు. అనంతరం కేక్ కట్‌చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరానికి శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యేకు బొకేతో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

జోగిపేట(అందోల్): 2018 వ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్‌ను నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. హైదరాబాద్‌లోని నెక్టార్ గార్డెన్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి బొకే, స్వీట్లను అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని అందోలు, పుల్కల్, అల్లాదుర్గం, వట్‌పల్లి మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జోగిపేట టీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు రవీందర్‌గౌడ్, నాయకులు అనిల్‌రాజు కూడా ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లి మండలానికి చెందిన పలువురు టీఆర్ఎస్‌వీ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే బాబూమోహన్ ఇంటికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్‌వీ నాయకులు ఉద్ది నాగరాజు, దిలీప్‌కుమార్, ప్రమోద్, శంకర్‌గౌడ్, నాగేష్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన టీఆర్ఎస్ నాయకులు..

పుల్‌కల్(అందోల్): అందోల్ ఎమ్మెల్యే బాబుమోహన్‌ను సోమవారం హైదరాబాద్‌లోని అయన నివాసంలో మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీడీసీ డైరెక్టర్ జయపాల్‌నాయక్, మండల నాయకుడు మంతూర్ గోపాల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. మౌలాన, యువజన విభాగం నాయకులు ఉన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు

మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు సోమవారం రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదరను హైదరాబాద్‌లోని అయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దామోదరను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మైన్ నత్తి దశరత్, యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్‌గౌడ్, మల్లీకార్జున్‌గౌడ్, సోషల్ మిడియా కన్వీనర్ పల్లే చంద్రశేఖర్ కలిశారు

అంబరాన్నంటిన సంబరాలు

వట్‌పల్లి(అందోల్): మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు 2018 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకు మేల్కొని 2017కు వీడ్కోలు పలుకుతూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అనందంగా గడిపారు. రాత్రి 12 గంటల తర్వాత కేకులను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఉదయాన్నే మహిళలు తమ ఇళ్ల ఎదుట 2018కు స్వాగతం పలుకుతూ రంగురంగులతో ముగ్గులు వేశారు.

రాయికోడ్(అందోల్): 2018 ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండలంలో సంబరాలు అంబరాన్నంటేలా జరుపుకున్నారు.యువకులు, చిన్నా, పెద్దా తేడా లేకుండా సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు గ్రామాల్లో కేకులకు కోసి తినిపించుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఇక సోషల్‌మీడియా ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందేశాలను పంపారు. ఇందూర్‌లో యువతీయువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.



వట్‌పల్లిలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

Zone Guide

వీఆర్‌ఓలతో సమీక్ష

మునిపల్లి(అందోల్): ఆయా గ్రామాల వీఆర్‌ఓలతో మంగళవారం ఉదయం 11 గంటలకు తహసీల్ కార్యాలయంలో ప్రొసీడింగుల పంపిణీ ఎంత మందికి చేశారనే వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పద్మావతి సోమవారం తెలిపారు. సమీక్ష సమావేశానికి మండలంలోని వీఆర్‌ఓలు తప్పకుండా హాజరు కావాలని సూచించారు.

మరుగు దొడ్ల నిర్మాణంపై సమీక్ష

మునిపల్లి(అందోల్): స్వచ్ఛభారత్ పథకంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం ఏ గ్రామంలో ఎన్ని నిర్మించారనే వివరాలపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఉంటుందని ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ నాగలక్ష్మి సోమవారం తెలిపారు.మధ్యాహ్నం 2 గంటలకు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి కార్యదర్శులు హాజరు కావాలన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన ఎస్‌ఐ

పుల్‌కల్(అందోల్): కొత్త సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని పుల్‌కల్ ఎస్‌ఐ సత్యనారాయణ సోమవారం ఉదయం సంగారెడ్డిలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎస్పీకి శుభా కాంక్షలు తెలిపారు.

ఇంటర్వ్యూ

సత్యనారాయణ
అంశం: శాంతి భద్రతలు
ఎస్.ఐ., పుల్‌కల్



పుల్‌కల్(అందోల్): అందరి సహకారంతో పుల్‌కల్ పోలీసు స్టేషన్‌ను జిల్లాలోనే అదర్శంగా తీర్చిదిద్దాం అంటూ ఎస్‌ఐ సత్యనారాయణ సోమవారం 'సాక్షి'కి వెల్లడించారు. ఒకప్పుడు ఇక్కడ పనిచేయాలంటేనే పోలీసులు వెనుకంజ వేసే పరిస్థితి ఉండేది. కాని ఇప్పుడు ఎలాంటి సమస్య లేకుండా పని చేయగలుగుతున్నామంటూ ఎస్‌ఐ తెలిపారు.

ప్రశ్న: శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పుల్‌కల్ పోలీస్ స్టేషన్ రికార్డు ఎలా ఉంది?

ఎస్‌ఐ: జిల్లా నేరాల్లో ఇప్పటి వరకు జిల్లాలోనే పుల్‌కల్ రెండు లేదా మూడు స్థానాల్లో ఉండేది. ఇప్పుడు నేరాలు తగ్గాయి.

ప్రశ్న: 2015, 16, 17 వరుసగా మూడు సంవత్సరాల్లో ఎన్ని హత్య సంఘటనలు చోటు చేసుకున్నాయి?

ఎస్‌ఐ: నేను వచ్చింది 2015లోనే అప్పటి వరకు నేరాలు ఇక్కడ చాలా ఎక్కువ. అయితే 2015లో మూడు, 2016లో మూడు, 2017లో ఒక్కటి చొప్పున సంఘటనలు జరిగాయి.

ప్రశ్న: చోరీలను ఎలా నివారించగలుగుతున్నారు?

ఎస్‌ఐ: చాల వరకు తగ్గించాగలిగాము. 2015లో 11 అయితే 2016లో మూడు, 2017లో ఆరు చోరీలు నమోదయ్యాయి.

ప్రశ్న: రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలేంటి?

ఎస్‌ఐ: రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మండల పరిధిలోని శివంపేట బ్రిడ్జి నుంచి చౌటకూర్ వరకు మా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేశాను.

ప్రశ్న: మీరు రాకముందు.. వచ్చాక పరిస్థితి ఎలా ఉంది?

ఎస్‌ఐ: నేను రాకముందు అంటే 2015లో 30 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 2016లో 47 జరిగితే ఎలాగైనా నివారించాలని ముమ్మర గస్తీ ఏర్పాటు చేయడంతో అది 24కు చేరింది.

ప్రశ్న: మీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీల పరిస్థితి ఎలా ఉంది?

ఎస్‌ఐ: ఆయా గ్రామాల ప్రజల సహకారంతో పాత నేరస్తులపై నిఘా పెట్టడంతో పాటు కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని ఇందుకు గ్రామానికి ఒక కానిస్టేబుల్‌కు దత్తత ఇచ్చాం. వారు పర్యవేక్షిస్తారు. ఈ విధంగా చోరీలు తగ్గించగలిగాం.

హలో సాక్షి..
నారాయణఖేడ్ : 90101 44464,
కల్హేర్: 9440776920,
కంగ్టి: 9949849058,
మనూరు: 9951186858
సిర్గాపూర్: 8500054745



మూలకుపడ్డ మరుగుదొడ్లు



కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మీర్ఖాన్‌పేట పాఠశాలలో మరుగుగొడ్లకు నీటి సదుపాయం లేక పోవడంతో నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తసుకోవాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

తీరిన బస్టాండ్ బాధ

- వినియోగంలోకి ఖేడ్ కొత్త బస్టాండ్
- ఫలించిన ఎమ్మెల్యే, పోలీసుల చొరవ
- అన్ని రూట్ల బస్సులు అక్కడి నుంచే ప్రారంభం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



కళకళలాడుతున్న ఖేడ్ బస్టాండ్ ప్రాంగణం

నారాయణఖేడ్: ఇన్నాళ్లూ బస్సులు రాక, జన సంచారం లేక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన నారాయణఖేడ్ కొత్తబస్టాండ్‌కు పునఃర్వైభవం వచ్చింది. ఇన్నాళ్లు బస్సుల కోసం రోడ్లపై పడిగాపులు కాసిన ప్రయాణికులు ఇబ్బందులు ఇక తొలగిపోయాయి. కొత్త బస్టాండ్‌లోకి అన్ని బస్సులు వస్తుండడంతో ప్రయాణికులతో కళకలాడుతోంది. కొన్నేళ్లుగా బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో బస్టాండ్ వృథాగా మారింది. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా తయారయ్యింది. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పది రోజుల క్రితం బస్టాండ్‌ను తనిఖీ చేసి బస్సులన్నీ బస్టాండ్‌లోకి వచ్చేలా అధికారులను ఆదేశించారు. దీంతో అన్ని రూట్లకు వెళ్లే బస్సులన్నీ కొత్తబస్టాండ్‌లోకి వచ్చేలా ఏర్పాట్లు చేశారు. అయితే కొన్ని రూట్ల బస్సులు మాత్రమే వస్తుండడం, మిగతా రూట్ల బస్సులు రాకపోవడంతో సమస్య పూర్తిగా పరిష్కారమవ్వలేదు. డీఎస్పీ యాదగిరి రాజు, ఎస్ఐ నరేందర్ ఆర్టీసీ అధికారులతో వారం క్రితం సమావేశమై జనవరి 1 నుంచి పూర్తి స్థాయిలో బస్టాండ్‌కు అన్ని బస్సులు వచ్చేలా ఏర్పాట్లు చేయించారు. దీంతో సోమవారం నుంచి అన్ని రూట్లలో నడిచే బస్సులు బస్టాండ్‌లోకే వస్తున్నాయి. బస్టాండ్‌లోనే కంట్రోల్ పాయింట్‌ను ఏర్పాటు చేసి వచ్చి, పోయే బస్సుల వివరాలను నమోదు చేస్తున్నారు. బస్సులు రావడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు పాఠశాలలు, కళాశాలలకు వచ్చిన విద్యార్థులతో బస్టాండ్ సోమవారం కళకలాడింది. బస్టాండ్‌లోకి అన్నిబస్సులు నిత్యం ఇలాగే వచ్చేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇన్నాళ్లూ బస్సులు రాకపోవడంతో రాజీవ్ చౌక్, బసవేశ్వరచౌక్‌లో రోడ్లపై కూర్చొని బస్సులకోసం వేచి చూడాల్సి వచ్చేదన్నారు. బస్టాండ్‌లో మూత్రశాలలు, తాగునీటి వసతిని పున:రుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్‌లో మూత్రశాలలు రెండు మూడు రోజుల్లో వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని డీఎం విజయ్‌కుమార్ తెలిపారు. బస్టాండ్‌ను పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

బస్టాండ్‌తో ఉపయోగం..



బస్టాండ్‌లోకి బస్సులు రావడంతో ఎంతో ఉపయోగకరంగా మారింది. మాలాంటి వృద్ధులు రోడ్లపై బస్సుల కోసం వేచి చూడడంతో ఇన్నాళ్లు ఇబ్బందులు పడ్డాం. బస్టాండ్‌లో బస్సు వచ్చే వరకు ఇబ్బంది లేకుండా కూర్చుటున్నాం

– తాహెర్ అలీ, ప్రయాణికుడు, నారాయణఖేడ్

నిత్యం ఇలాగే నడపాలి..



బస్టాండ్‌లోకి బస్సులు నిత్యం ఇలాగే రావాలి. మాలాంటి పల్లెటూరి నుంచి వచ్చిన ప్రయాణికులకు రోడ్లపైనే దించేయడంతో ఇన్నాళ్లు ఇబ్బందులు పడ్డాం. ప్రస్తుతం ఇబ్బంది లేకుండా బస్ స్టాండ్‌లోనే బస్సులు దిగుతున్నాం, ఎక్కుతున్నాం.

– భూమయ్య, ప్రయాణికుడు, కద్పల్

అనువుగా ఉంది..



బస్టాండ్‌లోకి బస్సులు నిత్యం ఇలాగే వచ్చేలా చూడాలి. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. చౌరస్తాలో ఇన్నాళ్లు పిల్లలను చూసి బస్సును ఆపేవారు కాదు. బస్టాండ్‌లోకి బస్సులు వస్తుండడంతో ఆ ఇబ్బంది ఇక లేదు.

– జి.శివరాజ్, ఇంటర్, నాగ్‌దర్

న్యూస్ బాక్స్

అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



మాట్లాడుతున్న అంబేద్కర్- ఫూలే సేవాసమితి బాధ్యులు

నారాయణఖేడ్: భీమా కోరేగావ్ విజయోత్సవ దినం పూర్తయి నేటికి 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాగల్‌గిద్ద మండల కేంద్రంలో సోమవారం అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్–పూలే సేవా సమితి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. 1 జనవరి 1818లో 500 మంది పోరాట యోధులు బానిసత్వ సంకెళ్లను తెంచుకోవడానికి 28 వేల మంది పీష్వా సైన్యంతో చేసిన భీకర యుద్ధంలో సాధించిన చారిత్రక విజయం భీమాకోరేగోవ్ వియోజత్సవం అని సమితి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రహీం, వై.పండరిలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోనే అతిపురాతన అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎన్.సంతోశ్, అంబేడ్కర్ సంఘం నాయకులు ఎస్.గణపతి, రాములు, సాయిలు, సుభాష్, రమేశ్, సాయిలు పాల్గొన్నారు.

రాజీవ్‌చౌక్ వద్దే సంత నిర్వహించాలి

నారాయణఖేడ్: ప్రతీ వారం నారాయణఖేడ్ పట్టణంలో జరిగే వారాంతపు సంతను రాజీవ్‌చౌక్ సమీపంలోనే నిర్వహించాలని మండల కోఆప్షన్ సభ్యులు తాహెర్ కోరారు. సంతను తహసీల్ గ్రౌండ్‌కు మార్చడంతో ప్రజలకు, కొనుగోలు దారులకు అసౌకర్యవంతంగా మారిందన్నారు. రాజీవ్‌చౌక్ సమీపంలోనే సంత ఉంటే అన్ని వర్గాల వారికి ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి



వివిధ ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులు

నారాయణఖేడ్: నూతన సంత్సరాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్‌లోని షిర్డి సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన సంగీత విభావరి ఆకట్టుకుంది. ఆహాస్వర నృత్య ఈవెంట్స్ బృందం కళాకారులు ఆదివారం రాత్రి 9 గంటల నుండి సోమవారం తెల్లవారు జాము 1 గంటల వరకు భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో మధ్యలో చిన్నారుల నృత్యాలు, మహిళలు కోలాటం ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన సుధాకర్‌రెడ్డి అనే కళాకారుడు మహిళా వేషాధారణలో చేసిన నృత్యం అలరించింది. అర్ధరాత్రి 12గంటలకు సాయిబాబ దేవాలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు, పల్లకిసేవ నిర్వహించారు. సాయిబాబ దేవాలయంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను డీఎస్పీ యాదగిరిరాజు, సీఐ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఏసురెడ్డి, వీరయ్య, ముత్యం హన్మాండ్లు, మనోహర్, రాములుచిస్తి, రఘుపటేల్, సంతోష్ షెట్కార్, క్రిష్ణ, రామాలయం చైర్మన్ నర్సింహులు, కాశీనాథ్‌పటేల్, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్డు నిర్మించాలి



కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండలం అంతర్‌గాం నుంచి కామారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతం వరకు రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరిహద్దు ప్రాంతంలో 2.5 కిలో మీటర్లు దూరం రోడ్డు లేదు. నిజామాబాద్, బోధన్, కామారెడ్డి, బాన్సువాడ, పిట్లం, బీచ్‌కుంద, దెగ్లూర్ వెళ్లేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

రాజేందర్ పాటీల్, అంతర్‌గాం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఖాకీ
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : కేరాఫ్ సూర్య
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
ఖాకీ
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

టీజేఏసీ కార్యాలయం ప్రారంభం



కేక్ కట్ చేస్తున్న జేఏసీ నాయకులు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని రాయిపల్లి రోడ్‌లో టీజేఏసీ నారాయణఖేడ్ డివిజన్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీజేఏసీ డివిజన్ బాధ్యులు మూఢ నారాయణ, సంజీవులు, ఖాజామియా, భీంసేన, శేరికారి నయీం తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో తాగునీటి వసతి

నారాయణఖేడ్: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఏర్పాటు చేసిన తాగునీటి వసతిని సోమవారం ప్రారంభించారు. భవిష్యత్‌లో బస్టాండ్‌లో వాటర్ ట్యాంక్ నిర్మించనున్నట్లు క్లబ్ బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ నగేశ్, అధ్యక్షులు కాటేపల్లి బూషణం, ఆర్టీసీ కంట్రోలర్ పాండు తదితరులు పాల్గొన్నారు.



సాంబశివుని.. జాతర..

మనూరు(నారాయణఖేడ్): బోరంచ శివారులో సోమవారం జరిగిన సాంబశివుని జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన కోలాటం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

హ్యాపీగా న్యూ ఇయర్



బాల సదనంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కంగ్టి: మండలంలోని బీంరాలో కొత్త సంవత్సరం సంబరాలు

నారాయణఖేడ్: నూతన సంవత్సర వేడుకలు నారాయణఖేడ్ డివిజన్‌లో ఘనంగా కొనసాగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు నూతన సంవత్సర వేడుకలు కొనసాగాయి. పట్టణంలోని బాల సదనంలో అనాధ పిల్లలతో కలిసి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. వారితో కలిసి ఎమ్మెల్యే కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ నజీబ్, ఎంపీటీసీ సభ్యుడు మూఢ రామకృష్ణ, ముజమిల్, ఏఎంసీ వైస్‌చైర్మన్ బాసిత్, నాయకులు రవీందర్‌నాయక్, గోపాల్, ఐసీడీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శాంతికుమార్ (రాజు) తదితరులు ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ర్యాకల్‌లో నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని రైతుబజార్‌లో కూరగాయ రైతులతో కలిసి ఎస్‌ఐ నరేందర్ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

మనూరు(నారాయణఖేడ్): నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యువత కేరింతలు కొట్టారు.

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. బీబీపేట జంలా తండాలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. యువత నృత్యాలు చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. పలు గ్రామాల్లో అర్ధరాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

Zone Guide

నేడు గంధాల ఉత్సవాలు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలంలోని జుజాల్‌పూర్ గ్రామ శివారులోని సయ్యద్ గట్టుమౌలాలీ దర్గాలో 2వ తేదీన గంధాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. రాత్రి 10 గంటల నుండి ఖవ్వాలీ నినిర్వహించనున్నట్లు చెప్పారు. జల్సా, అలమ్, అన్నదానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాలకు కర్ణాటకలోని హలాల్‌పూర్ పీఠాధిపతి హజ్రత్ అతా ఉల్లాషా ఖాద్రీ ఎజాజ్ లీమధుఫీ మౌల్వీసాబ్ హాజరు కానున్నట్లు చెపారు. గంధం ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలను సోమవారం ప్రారంభించి దర్గావరకు గందాలను తరలించారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



పూజలు చేస్తున్న స్వాములు

నారాయణఖేడ్: మండలంలోని జుజాల్‌పూర్ శివారులోని అయ్యప్ప దేవాలయంలో సోమవారం అయ్యప్ప మహాపడిపూజను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పడిపూజకు హాజరయ్యారు. కార్యక్రమంలో గురుస్వామి అశోక్ షెట్కార్, పార్శెట్టి సంగప్ప, సిద్దయ్యస్వామి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఏడు కొండలు
అంశం : శాంతి భద్రతలు
ఎస్‌ఐ, కల్హేర్



కల్హేర్(నారాయణఖేడ్):

ప్రశ్న: మండలంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉంది.

జవాబు: శాంతి భద్రతల పరిరక్షణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకున్నాము. పరిస్థితి అదుపులో ఉంది.

ప్రశ్న: పేకట ఆడకుండ నియంత్రించేదుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

జవాబు: ఎక్కడ కూడా ఎవరు పేకట ఆడవద్దు. పేకట ఆడే వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: ఎక్కడైనా పేకట ఆడుతున్నట్లు సమాచారం ఉందా?

జవాబు: ఎక్కడ కూడా పేకట జరగడం లేదు. అలాంటి సమచారం లేదు.

ప్రశ్న: దొంగతనాలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జవాబు: రాత్రి పూట ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. చోరీలు, గొడవలు జరుగకుండా గస్తీలు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: రోడ్డు ప్రమాదలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనాల తనిఖీలు చేపడుతున్నాం. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పలు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలి.

ప్రశ్న: రోడ్లపై ట్రాక్టర్లను కేజ్‌వీల్స్ తిప్పకుండా ఎలాంటి చర్యలు చేపట్టారు?.

జవాబు: రబీ సీజన్‌లో వరి నాట్లు వేసే పనులు ప్రారంభమయ్యాయి. ట్రాక్టర్లను కేజ్‌వీల్స్‌తో నడిపితే రోడ్లు దెబ్బతింటాయి. రోడ్లపై కేజ్‌వల్స్‌తో ట్రాక్టర్లు తిప్పితే కేసులు నమోదు చేస్తాం. కేజ్‌వీల్స్ చుట్టూ రబ్బరు పట్టీలు ఏర్పాటు చేసుకోవాలి.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బీబీపేట జంలా తండాలో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనేక మంది పేదలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించి అండగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు దేవిదాస్ రోథోడ్, ఉప్పరి ఆంజయ్య, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సిర్గాపూర్ మండలంలో..

సిర్గాపూర్‌లో మండల కేంద్రంలో ఎమ్మార్సీ కార్యాలయ భవనానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వెంకట్ రాంరెడ్డి, ఎంఈఓ శంకర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సంజీవరావు, సర్పంచ్ మనీష్‌పాటీల్, ఎంపీటీసీ రాజుకుమార్, లింగం, శ్యామ్‌రావు పాల్గొన్నారు.



కల్హేర్: సిర్గాపూర్ ఎమ్మార్సీ భవన నిర్మాణానికి శంకుస్థపన చేస్తున్న ఎమ్మెల్యే

మనూరు(నారాయణఖేడ్): నూతనంగా ఏర్పడిన నాగల్‌గిద్ద మండలంలో ఎమ్మార్సీభవనం నిర్మాణానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా ఏర్పడిన నాగల్‌గిద్ద మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు

గొర్రెల పంపిణీ..

నాగల్‌గిద్ద మండలానికి చెందిన పలువురు గొల్లకురుమలకు సంబంధించి 52 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గొల్లకుర్మలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్ల కుర్మల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి ఎన్నడు మరువలేనిదన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ గణపతి, జడ్పీటీసీ నిరంజన్, పీఏసీఎస్ చైర్మెన్ మానిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్‌రావు, ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవిందర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకట్ రామ్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పండరియాదవ్ పాల్గొన్నారు.



బస్సుల కోసం నిరీక్షణ

- భెల్ టౌన్‌షిప్ నుంచి తగ్గిన సర్వీసులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



ప్రయాణికులు లేకుండా ఖాళీగా బస్టాండ్

రామచంద్రపురం(పటాన్‌చెరు): బస్సు సర్వీసులు లేక భెల్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భెల్ టౌన్‌షిప్, ఎల్ఐజీ, రామచంద్రపురం పట్టణాల నుంచి వేలాదిమంది విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు నిత్యం హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. కాగా బస్‌పాస్‌లు ఉన్నా బస్సు ఎక్కలేని పరిస్థితిలో వారు ఉన్నారు. అనేక ఏళ్లుగా సమస్యలు పరిష్కరించాలని అధికారులు కోరుతున్నప్పటికి ఏమాత్రం ఫలితం లేకపోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో లింగంపల్లి, బీహెచ్ఈఎల్, ఎల్ఐజీ, రామచంద్రపురం పట్టణం మీదుగా అనేక బస్సు సర్వీసులు పటాన్‌చెరు, హైదరాబాద్ నగరానికి రాకపోకలు సాగించేవి. ఎనిమిదేళ్లుగా కారణాలు ఏమైనప్పటికి బస్సు సర్వీసులను పూర్తిగా తగ్గించారు. దానితో విద్యార్థులు, ఉద్యోగులు బస్‌పాస్‌లు ఉన్నా ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో సరిపడా బస్సు సర్వీసులు లేకపోవడంతో ఉన్నదాంట్లోనే ఇరుక్కొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు మూడు కిలోమీటర్లు నడిచి బస్సులను ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్నేళ్లుగా సమస్యను పరిష్కరించాలని అధికారుల చుట్టు తిరుగుతున్నా ఫలితం మాత్రం రావడం లేదు.గతంలో వివిధ పార్టీల నాయకులు సైతం ఆందోళనలు చేసి ఆర్టీసి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు, ఆరీసీ యాజమాన్యం సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని రామచంద్రపురం, ఎల్ఐజీ, బీహెచ్ఈఎల్ మీదుగా బస్సు సర్వీసులు పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



బీహెచ్ఈఎల్ మీదుగా బస్సు సర్వీసులు తగ్గించడంతో ఇబ్బందులు పడుతున్నాం. బస్సులు సరిగ్గా లేకపోవడంతో జాతీయ రహదారి వరకు నడుచుకుంటు వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరి స్థితి నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించా లి.

–అనిల్‌కుమార్, రామచంద్రపురం

సర్వీసులు పెంచాం

రామచంద్రపురం బీహెచ్ఈఎల్ మీదుగా బస్సు సర్వీసులు ఏమి తగ్గలేదు. ఇతర డిపోలకు చెందిన బస్సులను ఎక్కువగా చేశాం. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

–రాజేందర్‌రెడ్డి, భెల్ డీఎం



పటాన్‌చెరు టౌన్:పట్టణంలోని రేణుక ఎల్లమ్మ కమాన్ నుంచి గ్రామాలకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపుల వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించాలి. -పంపించిన వారు రాజు, స్థానికుడు

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

న్యూస్ బాక్స్

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జిన్నారం(పటాన్‌చెరు): పాలమూరు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఏడాది 2018కి సంబంధించిన క్యాలెండర్‌ను రూపొందించారు. సోమవారం ఈ క్యాలెండర్‌ను ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రభాకర్,స్థానిక సర్పంచ్ రోజారాణిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. నూతన ఏడాదిలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనిరవీందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోస్తానిక నాయకులు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



జిన్నారం(పటాన్‌చెరు): టీపీఆర్టీయూ ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లు అవిష్కరించారు. సోమవారం ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది. అనంతరం అనంతరం టీపీఆర్టీయూ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు అమరకుల అచ్చిరెడ్డి మాట్లాడుతూ టీపీఆర్టీయూ అధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అవిష్కరించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు పట్నం సంజీవయ్య, పన్నీరు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి,హైదర్‌హుస్సేన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

సునీతారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



సునీతారెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు



యువకుల కేరింతలు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డిని కలసి ఆమెకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. .కార్యక్రమంలో కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని పలు గ్రామాల్లోని యువకులు ఆదివారం రాత్రి కొత్త సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సీఎంను కలిసిన చిన్నారెడ్డి



రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం మండల పరిధిలోని తెల్లాపూర్‌కు చెందిన టీఆర్ఎస్ యువత విభాగం నాయకులు చిన్నారెడ్డి తదతరులు సీఎం కేసీఆర్‌ను కలిసారు. సోమవారం తెలంగాణ భవనంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల సంక్షేమానికి కృషి: కార్పొరేటర్



కార్పొరేటర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్మికులు

రామచంద్రపురం(పటాన్‌చెరు):

నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ కార్మికులు కార్పొరేటర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు వారి సంక్షేమానికి కృషిచేస్తానన్నారు.మూడేళ్ళ లో ఏ ప్రభుత్వం చేయని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తుందని పేర్కొన్నారు.

బండ్లగూడలో..

మండల పరిధిలోని బండ్లగూడలో సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆదివారం రాత్రి గ్రామస్థులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వీధి దీపాలు ఏర్పాటుచేయాలి



జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలోని అన్ని వీ ధుల్లో సరిపడా వీధి లైట్లు లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లకాలం నుంచి ఈ సమస్య ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదు. వీధి లైట్లతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్‌లైట్లను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– బ్రహ్మేందర్, స్థానికుడు

వెండితెర



హలో:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ మిడిల్ క్లాస్‌అబ్బాయి:
ఎస్‌వీ సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00

10:
సంగీత(రామచంద్రాపురం)

హలో:
జ్యోతి 70ఎం.ఎం.

హలో:
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00

న్యూస్ బాక్స్

భక్తులతో ఆలయాలు కిటకిట



జిన్నారం(పటాన్‌చెరు): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిన్నారం, గుమ్మడిదల మండలాల పరిధిలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జిన్నారం మండలం కొడకంచిలోని ఆదినారాయణ స్వామి దేవాలయానికి భక్తులు తరలివచ్చి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయంలోని స్వామి వారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు నిర్వహించారు. గుమ్మడిదల కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించారు.కొత్త సంవత్స రం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు కో సం ఉదయం నుంచే బారులు తీరటం విశేషం.

క్యాలెండర్ ఆవిష్కరణ



జిన్నారం(పటాన్‌చెరు):ఆల్ ఇండియా కృష్ణ, మహేష్ ప్రజాసేన అధ్యక్షుడు ప్రభాకర్ సూపర్ స్టార్ కృష్ణ పేరుతో నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను సోమవారం కృష్ణ,విజయనిర్మల దంపతులు తమ చేతులమీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ప్రభాకర్ మాట్లాడుతూ సూపర్‌స్టార్ పేరుమీద క్యాలెండర్ రూపొందించడం ఆనందంగా ఉందని, ఈ క్యాలెండర్‌ను స్వయంగా సూపర్‌స్టార్ కృష్ణ చేతులమీదుగా ఆవిష్కరించడం మరచిపోలేని అనూభూతి అని ఆయన తెలిపారు.



గణేశ్‌గడ్డలో ఎమ్మెల్యే

పటాన్‌చెరు:మండలం పరిధిలోని రుద్రారంలోని గణేశ్ దేవాలయ య కమిటీ ప్రచురించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్, నాయకులు రామిరెడ్డి తదితరులున్నారు.

చర్చిల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

పటాన్‌చెరు:కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా అమీన్‌పూర్‌లోని వివిధ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం ఆయన ఉసికెబావి, బీరంగూడ ప్రాంతాల్లోని చర్చిల్లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. చర్చిల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని మౌలికవసతుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కాలనీల్లో ఆయన పర్యటిస్తు రోడ్లు, ఇతర మౌలిక వసతుల సమస్యలను పరిశీలించారు. స్థానికుల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, కాలనీ సంఘాల పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలం యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొలూరి మల్లేష్, బోయిని బాల్‌రాజ్, మార్కెట్‌కమిటీ చైర్పర్సన్ బురుగడ్డ పుష్పనాగేశ్ యాదవ్, డైరెక్టర్ నర్సింహాగౌడ్, బీరంగూడ దేవాలయ కమిటీ చైర్మన్ ఏనుగు నర్సింహారెడ్డి, డైరెక్టర్ వడ్ల కాలప్ప, టీఆర్ఎస్ నాయకుడు యూనుస్ తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్ కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





న్యూ ఇయర్ వేడుకల్లో యువత జోష్, కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్‌గౌడ్





మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు, చర్చిలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రార్థనలు

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం డాక్టర్ పద్మావతి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి బుధవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

వంటగ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్ : పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు. ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందన్నారు. వంట గ్యాస్ బుకింగ్‌కు 9666023456 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. సమస్యలు ఎవైనా ఉంటే 08455–242865 నంబర్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.10, కాకరకాయ 30, ఆలుగడ్డ 15, క్యారెట్ 35, బీట్‌రూట్ రూ.40, వంకాయ రూ.30, పచ్చిమిర్చి రూ.40, ఉల్లిగడ్డ రూ.40, బెండకాయ రూ.40, క్యాబేజి రూ.40, బీరకాయ రూ.50, చిక్కుడుకాయ రూ.40, బీర్‌నీస్ రూ.40. దోసకాయ 30, చామగడ్డ 40, నిమ్మకాయలు 10కి 5.

ఎమ్మెల్యే నివాసంలో 'కొత్త' సంబరాలు

పటాన్‌చెరు: ఎమ్మెల్యే నివాసం సోమవారం సందడిగా మారింది. నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే అభిమానులు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. పుష్పగుచ్ఛాలు సమర్పించి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు, అధికారులు ఎమ్మెల్యేకు తమ శ భాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా ఫోన్‌లలో కూడ ఎమ్మెల్యే బిజీగా కనిపించారు. రాష్ట్ర స్థాయి నాయకులు, అధికారులు ఆయనకు ఫోన్ చేసి కొత్త ఏడు శుభాకాంక్షలు చెప్పారు. మరి విశేషంగా పోలీసు అధికారులంతా యూనిఫామ్‌లో ఆయన నివాసానికి చేరుకుని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ సీతారామ్‌తో సీఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: షీటీమ్
రుక్కమ్మ, ఎఎస్ఐ
షీ టీమ్ ఇన్‌చార్జి



పటాన్‌చెరుటౌన్:

ప్రశ్న : పటాన్‌చెరు మండలంలో షీ టీమ్ పనితీరు ఎలా ఉంది ?

జవాబు: షీ టీమ్ లక్ష్యాన్ని వివరిస్తూ కాలేజీలు, విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం. బస్టాండ్‌లో, కాలేజీల వద్ద షీటీమ్ సభ్యులు మఫ్టీలో విధులు నిర్వహిస్తారు

ప్రశ్న : షీ టీమ్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు?

జవాబు: షీ టీమ్‌లో ఒక ఏఎస్ఐతో పాటు ఒక మహిళ హోమ్‌గార్డ్ మఫ్టీలో ఉండి విధులు నిర్వహిస్తారు. అంతే కాకుండా ఒక మహిళా కానిస్టేబుల్ కూడా ఉంటారు.

ప్రశ్న: కేసులు ఏమైనా నమోదయ్యాయా ?

జవాబు: ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. వేధింపులకు సంబంధించి ఫిర్యాదులు అందాయి.వారికి కుటంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించాం.

ప్రశ్న : యువతకు మీరిచ్చే సలహా ?

జవాబు:యువత చెడు వ్యసనాలకు బానిసై పెడదారి పట్టొద్దు. ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖిరాలు అధిరోహించాలి. నేరాలకు పాల్పడి భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దు.



సంగారెడ్డి జోన్:పట్టణంలోని మంజీర నగర్‌లో అంతర్గత రహదారలు సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి. రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

పాత బస్టాండ్‌లో వసతులు నిల్

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని పాలకులు



సంగారెడ్డి పాత బస్టాండ్

సంగారెడ్డి టౌన్:జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ ఆవరణలో వర్షం పడితే నిలబడటానికి సైతం ఇబ్బందికరంగా ఉంటోంది. బస్టాండ్ నలువైపులాల గోడలు లేకపోవడం, కేవలం కూర్చొనేందుకు మాత్రమే ఏర్పాట్లు ఉన్నాయి. వంద మందికి మించితే ఎక్కడ నిలబడాలో తెలియని పరిస్థితి ఉదయం వేళలో వేలాది మంది విద్యార్థులు, ప్రయాణికులు, రైతులు, ఉద్యోగులు ఈ బస్టాండ్ నుండి ప్రయాణాలు సాగిస్తుంటారు. రాత్రి వేళలో రెండు గంటల వరకు నారాయణఖేడ్ వెళ్లే ప్రయాణికులుంటారు. బస్టాండ్‌లో సెక్యూరిటీ లేకపోవడంతో పశువులతో పాటు పోకిరిలు , తాగుబోతులు వీర విహారం చేస్తుంటారు. దీంతో సామాన్యులు నిలబడలేని పరిస్థితి. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సులభ్‌కంప్లెక్స్ వద్దకు వెళ్లాలంటేనే వాంతులు వచ్చే పరిస్థితి ఉంటుంది. అపరిశుభ్రత కొట్టొచ్చినట్లు పరిసరాలు దర్శనమిస్తున్నాయి. గతంలో స్థానిక ప్రజాప్రతినిధులు బస్టాండ్‌ను పునర్ నిర్మించేందుకు హామీలు ఇచ్చినప్పటికి అమలుకు నోచుకోలేదు. పటాన్‌చెరు బస్టాండ్ తరహాలోనే అన్ని వసతులతో నూతనంగా బస్టాండ్‌ను నిర్మించాల్సిన అవసరం ఉంది. సరైన సౌకర్యాలు లేక ప్రజలు కొత్త బస్టాండ్ పరిసరా ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తుండగా అక్కడ కొత్త కాలనీలు మూడు దశాబ్దాలుగా ఏర్పడుతూనే ఉన్నాయి. బస్టాండ్ సౌకర్యం సరిగా లేకపోవడంతో విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు , సినిమా హాళ్లు కొత్తబస్టాండ్ వైపు తరలివెళ్లాయి. బస్టాండ్‌ను పునః నిర్మిస్తే పాత పట్టణానికి పూర్వ వైభవం వచ్చి మార్కెట్ కళకళలాడే అవకాశం ఉంది. దీనికి తోడు ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకని ఐదు దశాబ్దాలకు పైగా నిర్మించిన స్థానంలో కొత్త బస్టాండ్ భవననిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఏంతైన ఉంది. ఆర్టీసీకి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా ఆ ప్రాంత అభివృద్ధి దోహదపడే విషయం అయినందున వెంటనే సంబందిత అదికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నిర్మాణానికి పూనుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి



పాత బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి. బస్సులు, ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంది .అధికారులు స్పందించాలి.

– దోమల విజయ్‌కుమార్, స్థానికుడు

కనీస వేతనాల సవరణకు ఆందోళనలు: బీఎంఎస్



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

సంగారెడ్డి జోన్ : కార్మికుల కనీస వేతనాల సవరణకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సంఘటనా కార్యదర్శి విజయ్‌లు హెచ్చరించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో దశాబ్దంకితం ఉన్న కనీస వేతనాలే కార్మికులకు దిక్కు అయ్యాయన్నారు. ఇదే సమయంలో నిత్యావసర సరుకుల ధరలు వంద రేట్లు పెరగడంతో కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కొత్త రాష్ట్రంలో కనీస వేతనాలు పెరుగుతాయకుంటే నాలుగేళ్లు అయినా కనీస వేతనాల పెంపు ఊసే లేదన్నారు. ప్రభుత్వ ఖజానపై వేల కోట్ల రూపాయాల ఆర్థిక భారం పడుతున్న సీఎం అన్ని వర్గాలకు విచ్చలవిడిగా హామీలు గుప్పిస్తున్నారన్నాని పేర్కొన్నారు. కనీస వేతనలు పెంచడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం లేకపోయిన యాజమాన్యాలకు అనుకులంగా వ్యవహకరిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, సభ్యులు మండలిలో తీర్మానం చేసి ముఖ్య కార్యాలయానికి పంపి ఏడాది పైగా కాలం గడిపినా ఇప్పటి వరకు సంతకం చేయకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. జిల్లాలో అనేక పరిశ్రమలు మూతపడ్డయని, ఏ ఒక్క పరిశ్రమ కూడా పునః ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

న్యూస్ బాక్స్

ఘనంగా అయ్యప్ప పడి పూజ



సంగారెడ్డి టౌన్ : హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఆదివారం తన స్వగృహంలో నిర్వహించారు. ఉదయం సత్యనారాయణ వ్రతం నిర్వహించి, రాత్రి 12 గంటలకు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2018కి స్వాగతం పలుకుతూ పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీశైలం గౌడ్, గంగాధర్‌శర్మ, గంగారాం, రాములు, చంద్రప్రకాశ్, రవికాంత్, సతీష్, జయప్రకాశ్ , మురళీతో పాటు పలువురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు



హత్నూర(సంగారెడ్డి): గ్రామాల్లోని పశువులన్నింటికి గాలికుంటు నివా రణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని వెటర్నరీ డాక్టర్ సంతోష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గాలికుంటు నివారణ టీకాలను పశువులకు వేశారు. ఈ నెల 13 వరకు గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి గాలికుంటూ నివారణ టీకాలను వేస్తున్నామని ఆయన తెలిపారు. పశువులు ఉన్న రైతులు ఈ టీకాలు వేయించాలని సూచించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యార్థుల సంక్షేమానికి కృషి

సంగారెడ్డి రూరల్:హాస్టల్ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. మండల పరిధిలోని చింతల్‌పల్లిలోని ఆనంద నిలయం హాస్టల్‌లో సోమవారం రాత్రి 64 మంది విద్యార్థులకు స్వెటర్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో (హాస్టల్స్) ఉండే విద్యార్థులకు ప్రభుత్వం సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారాన్ని అందజేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో దొడ్డుబియ్యం అన్నంతో పాటు మెనూ కూడా సరిగ్గా ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేసేందుకు సన్నబియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. విద్యార్థులకు ఆహారం అందజేసే మెనూలో కూడా మార్పులు తీసుకువచ్చి వారానికికోసారి మాంసాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు చలికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు స్వెటర్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు తాను హాస్టల్‌లోనే నిద్రించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ పావనివెంకటేశ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ లక్ష్మి , టీఆర్‌ఎస్‌నాయకులు వెంకటేశ్వర్లు, రాజేందర్‌నాయక్, శ్రీనివాస్‌చారి , హాస్టల్ వార్డెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సదుపాయలు కల్పించాలి



సంగారెడ్డి రూరల్:మున్సిపల్ పరిధిలోని గణేశ్‌నగర్‌లో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు లేక తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల మధ్య మురుగు నీరు నిలవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కాలనీపై దృష్టి సారించి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

–సురేందర్, గణేశ్‌నగర్



మన సంగారెడ్డి

సాక్షి సంగారెడ్డి

మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
టైగర్ జిందాహై
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

ఫోన్ చేస్తే నిమిషాల్లో 'బ్లూకోల్ట్స్' ప్రత్యక్షం



సదాశివపేట రూరల్(సంగారెడ్డి):గ్రామాల్లో ఎవరైనా తప్ప తాగి అల్లరి చేస్తున్నారా..? ఇరువర్గాల వారు కొట్లాడుకుంటూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నారా.. మహిళలను,యువతులను వెంబడించి వేధిస్తున్నారా..? అయితే వెంటనే మనం '100' నంబర్‌కు సమాచారం ఇస్తే పది నిమిషా ల్లో బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రత్యక్షమై చర్యలు తీసుకుంటారు. నిరంతరం లచ్చయ్య, గౌస్ అనే ఇద్దరు కానిస్టేబుళ్లు బైకుపై తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. అలాగే శాంతి భద్రతలనూ పర్యవేక్షిస్తున్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సదాశివపేట(సంగారెడ్డి): ఎస్టీయూ ఉపాధ్యాయ ఉద్యమాల్లో మొదటి నుంచి చాలా చురుకుగా పాల్గొన్నట్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఎసీయూ జిల్లా నూతన సంవత్సరం క్యాలెండర్,డైరీలను సోమవారం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బేర్‌అలి, ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రహమాన్, గోపాల్‌రావు, లక్ష్మణ్, ఎంకే. షాప్‌అలి, రమణ, ప్రశాష్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

విద్యార్థులకు ఫిజియోథెరపీ



సదాశివపేట రూరల్(సంగారెడ్డి):మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గల భవిత కేంద్రంలో మానసిక వికలాంగులు, బుద్ధిమాంధ్యం,ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సోమవారం ఫిజియోథెరపీ నిర్వహించారు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సోమవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఈఆర్పీ సుకన్య తెలిపారు.

సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కొండాపూర్(సంగారెడ్డి):సావిత్రిబాయి పూలే జయంతిని ఈ నెల 3న అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పెద్దపురం దుర్గయ్య, చవాన సుభాన్‌సింగ్‌లు కోరారు. సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జ్యోతిరావు బా పూలే సహధర్మచారిణిగా ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను నమ్మి సంఘ సంస్కరణలో భాగంగా ఆనాటి సాంఘీక దురాచారాలను ఎదురించి క్షుద్రులకు, అతికుద్రులకు చదువు చెప్పిన తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె అనేక పాఠశాలలను నెలకొల్పి స్త్రీలకు, వితంతువులకు చదువుచెప్పి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతి అని ఆధిపత్య కులాల అవమానాలను ఎదుర్కొని సాంఘీక కట్టుబాట్లను తెంచిన ధీరవనితా వ్యక్తిగత జీవితాన్ని కాదాన్ని సర్వన్ని త్యాగం చేసిన త్యాగశీలి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధకరమన్నారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా సహఅధ్యక్షులు రాజు, కోశాధికారి సురేష్‌బాబు తదితరులున్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే తదితరులు, కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

సదాశివపేట(సంగారెడ్డి): నూతన సంవత్సరం ప్రారంభం నుంచి డిసెంబర్ 31 వరకు నియోజకవర్గ ప్రజలందరు సోదర భావంతో సంతోషంగా జీవించాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాక్షించారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సోమవారం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చింతా ప్రబాకర్, పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ డైరక్టర్ అక్బర్‌హుస్సేన్‌తో నూతన సంవత్సర కేక్ కట్ చేయించారు, సంగారెడ్డి, కంది మండలాల పార్టీ నాయకులు అశోక్, చేర్యాల ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు మోహన్‌నాయక్ ఎమ్మెల్యే ప్రభాకర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతా గోపాల్, భిక్షపతి, ఆత్మ కమిటీచైర్మన్ సత్యనారాయణ, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సాయికుమార్, పట్టణ నాయకులు పట్నం



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ డానియేల్ రాజ్

సుభాష్, ఎర్రోళ్ల చిన్న, ముబిన్, వీరేశం, ప్రశాష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి యువతీ యువకులు నూతన సంవత్సర కేక్‌లు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు, మహిళలు తమ ఇళ్లలో చిన్నారులతో కలిసి కేక్‌లు కట్‌చేసి వేడుకలు జరిపారు.

వీరశైవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



సంగారెడ్డి జోన్: వీరశైవులు ఆర్థిక , సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు సిద్ధేశ్వర్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జిల్లా గౌరవ అధ్యక్షుడు జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు చూపిన మార్గంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. జిల్లా సంఘం తరపున జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని జగదీశ్వర్ అభిప్రాయపడ్డారు సమాజ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామన్నారు.

సబ్ స్టేషన్ ప్రారంభమయ్యేనా?

హత్నూర(సంగారెడ్డి):మండలంలోని రెడ్డిఖానపూర్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ రెండేళ్లుగా అలంకారప్రాయంగా మిగిలింది.రైతులకు ప్రభుత్వం నిరంతరాయంగా ఇబ్బందులు లేకుండా విద్యుత్‌ను అందించాలన్న ముందు చూపుతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేశారు. అయినా సబ్ స్టేషన్ నేటికి ప్రారంభానికి నోచుకోలేదు. గ్రామశివారులో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మూడేళ్ల క్రితం ప్రభుత్వం రూ.2.75 లక్షలను మంజూరు చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేశారు. సబ్ స్టేషన్‌లో అవసరమున్న ట్రాన్స్‌ఫార్మర్ పరికరాలను అమర్చి రెండున్నర ఏళ్లు గడిచిపోయాయి. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నప్పటికి 11 కేవీ లైన్‌లను సబ్ స్టేషన్‌కు లింకు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రారంబోత్సవానికి అడ్డంకిగా మారిపోయింది. నూతన సంవత్సరం ప్రారంభం నుంచి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న లక్ష్యానికి ఈ ప్రాంత రైతులకు కొంత ఇబ్బంది



ప్రారంభోత్సవానికి నోచుకోని సబ్ స్టేషన్

గానే మారనుందని తెలుస్తోంది. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వెంటనే సబ్‌స్టేషన్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ రాములును సంప్రదించగా 11కేవీ ఫిటర్ వైర్లను స్టేషన్‌కు తీసుకెళ్లడంలో కొంత జాప్యం జరుగుతుందని వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: వార్డు అభివృద్ధి

జయరాములు గౌడ్
6వ వార్డు కౌన్సిలర్



సదాశివపేట(సంగారెడ్డి):

ప్రశ్న: కౌన్సిలర్ పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్ని అభివృద్ధి పనులు చేపట్టారు ?

జవాబు: వార్డు పరిధిలో తాను ఇప్పటి వరకు రూ.45 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టా. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పట్నం విజయలక్ష్మి సహకారంతో ఈ అభివృద్ధి పనులు వార్డులో చేపట్టాను.

ప్రశ్న: వార్డులో చేసిన అభివృద్ధి పనులు ఏమిటి ?

జవాబు: వార్డు పరిధిలోని బుక్కకేరి, పిట్టల కేరీ, మటన్ మార్కెట్, రజక కేరీలు ఉన్నాయి, తాను ఇప్పటి వరకు సీసీ రోడ్లు, సీసీ డ్రైయిన్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశాం.

ప్రశ్న: ఏఏ నిధులు ఎన్ని మంజూరయ్యాయి?

జవాబు: మున్సిపల్ సాధారణ నిధుల నుంచి 5 లక్షలు, 14వ ఆర్థిక సంఘం నుంచి 28లక్షలు మంజూరు కావడం జరిగింది.

ప్రశ్న:మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన నిధుల్లో వార్డుకు ఎన్ని నిదులు కేటాయించారు ?

జవాబు: మొదటి విడత 12 లక్షల నిధులు కేటాయించారు.

ప్రశ్న: ఎలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నారు ?

జవాబు: మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన నిధులతో వార్డు పరిధిలో సీసీ డ్రైయిన్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: వార్డు పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై ప్రజలకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ?

జవాబు: ప్రజలు పరసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండ ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తున్నాం.